


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 1 ఫిబ్రవరి 2026 14 పేజీలు


# మున్సిపోల్స్‌లో రంగు మారుతుంది...

- పూటకో పార్టీ, గడియకో కండువా...
- ఆగమాగమవుతున్న నాయకులు, తికమక పడుతున్న ప్రజలు
- కట్టర్ నాయకులను, కార్యకర్తలను విస్మరిస్తున్న నాయకులు





సూర్య కోరుట్ల

మున్సిపల్ ఎన్నికల సైరన్ మోగింది నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది, దీంతో తమకే టికెట్ అంటూ ఎవరికి వారు యమునా తీరు అన్న చందంగా ముందుకు సాగుతున్నారు. శుక్రవారంతో నామినేషన్ ప్రక్రియ ముగియడంతో బీఫాంలో కోసం అధికార పార్టీ, ప్రతిపక్షం పార్టీలో కీలక నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు నాయకుల ఇంటి,కార్యాలయాల వద్ద అభ్యర్థులు బారులు తీరుతున్నారు. ఇదే కోవాలో కొన్ని ఆసక్తికరమైన సంఘ టనలు చోటు చేసుకున్నాయి.కోరుట్ల పట్టణంలో ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల వేడి రాజుకుంది, పట్టణంలో 33 వార్డులు ఉండగా, ప్రతి వార్డుకు కనీసం ముగ్గురు నుండి నలుగురు వరకు పోటీ చేస్తున్నారు .దీంతో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా చాలామంది బరిలో ఉన్నారు ఈ నేపథ్యంలో కొన్ని ఆసక్తికరమైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. 2లో







# కరీంనగర్ మేయర్, 3 చైర్మన్ పీఠాలు బీజేపీవే

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే మా లక్ష్యం
- గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం
- గెలిచే అవకాశం లేనిచోట మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లు
- టిక్కెట్ రాని వారికి నామినేటెడ్, పార్టీ పదవులతో న్యాయం చేస్తాం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠంతోపాటు 3 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ స్థానాలను బీజేపీ విజయం కైవసం చేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సర్వేల్లో వెల్లడైందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకే (మిగతా 2లో)

# ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి
- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష 2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి







ప్రాణమున్నంత వరకు
# ప్రజల మధ్యనే ఉంటా

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- ప్రజా ప్రభుత్వంలో నాలుగు హామీలు అమలు చేస్తున్నాం..
- మరో రెండు హామీలు నెరవేర్చుతాం 2లో

సూర్య ధర్మపురి



టికెట్ ఇస్తే..... సరి
# లేకపోతే గోడ దూకేస్తాం



- అన్ని పార్టీలకు ఇదే తలనొప్పి

సూర్య, హుజూరాబాద్

టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆ పార్టీ టికెట్ ఇవ్వకపోతే వెంటనే ఇంకొక పార్టీకి మారడానికి సిద్ధంగా ఉన్నారు. దరఖాస్తు చేసుకున్న పార్టీ టికెట్ ఇస్తే సరి... లేకపోతే మరో పార్టీ అభ్యర్థిగా అవతారం ఎత్తడానికి సిద్ధపడుతున్న ఆశావాహులతో అన్ని పార్టీలకు తలనొప్పులుగా మారాయి. 8లో

# మున్సిపోల్స్‌లో "రంగు మారుతుంది...

సూర్య కోరుట్ల

**- కప్పదుంకుడు...కాటేసేదెవరికో ....**

పట్టణంలోని 08 వార్డుకు చెందిన తోట గంగాధర్ అనే వ్యక్తి గురువారం ఉదయం టిఆర్ఎస్ పార్టీలో చేరి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సందడితో ప్రచారం కూడా నిర్వహించారు ఏమైందో ఏమో తెలియదు కానీ సాయంత్రం ఐదు గంటల సమయంలో మెట్పల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా కప్పుకున్నారు, ఇదే వార్డుకు చెందిన గణేష్ అనే వ్యక్తి కట్టర్ కాంగ్రెస్ నాయకుడిగా కొన్నేళ్లుగా పని చేస్తున్నాడు,కానీ అతను టికెట్ కూడా ఆశించాడు,కానీ అతనికి ఇవ్వాల్సిన టికెట్ ను మరో వ్యక్తికి ఇస్తున్నారని శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో చేరాడు.

**- మళ్లీ కథ మొదటికే....**

బీఆర్ఎస్ పార్టీలో చేరిన గణేష్ శనివారం ఉదయం మళ్లీ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెసు పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.దుస్తులు మార్చుకున్నంత సులువుగా పార్టీ కండువలు మార్చుకుంటున్నారు...

ఇదే అంశంపై జువ్వాడి నర్సింగా రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ లో ఉన్న నాయకులను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బుజ్జగిస్తూ పార్టీలో చేర్చుకుంటున్నారని,ఇది సరైన పద్ధతి కాదని,ఓటమి భయంతోనే గెలిచేవాళ్లను బీఆర్ఎస్ పార్టీ లో చేర్చుకుంటున్నారన్నారు.కానీ శుక్రవారం కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ.....కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భయాభ్రాంతులకు గురుచేస్తున్నారని,నాకు ప్రముఖ కవి శ్రీశ్రీ చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి,పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్పా...ఎవరు ఎన్నీ రకాలుగా భయపెట్టిన,కేసులు పెడుతామని చెప్పిన భయపడేది లేదని అన్నారు.దీంతో రాజకీయ వాడీవేడి రాజుకుంది.

**- జెండాలు మోసిన వాళ్లకు చుక్కెదురు....**

గత కొంతకాలంగా ఆయా పార్టీల్లో జెండాలు మోసి రానున్న ఎన్నికల్లో తాము పోటీ చేస్తామని క్షేత్రస్థాయిలో పనిచేసిన నాయకులకు పార్టీల నుండి చుక్కెదురైంది ముఖ్యంగా బిజెపి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన చాలామందికి ఈ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వకపోవడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి, వాటిని బతికించేందుకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో ఉన్న తమను కాదని అసలు పార్టీలో లేని వ్యక్తులు ఇప్పుడు పార్టీలోకి వచ్చి ఇతరులకు టికెట్లు కేటాయిస్తున్నారని బీజేపి నాయకులు వాపోతున్నారు. కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి పార్టీకి ఇప్పటివరకు ఇన్చార్జి లేదు దీంతో పాటు పట్టణ అధ్యక్షుడు కూడా లేదు గతంలో ఎంతో చురుకుగా వ్యవహరించిన ఓ నాయకుడిని ప్రాధాన్యత తగ్గిస్తూ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాల పట్ల కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకులను పక్కన పెట్టి ఇతర పార్టీలో ఉన్నవారు పార్టీలో చేరి ఆజమాయిసి చలాయిస్తున్నారని దీనివల్ల పార్టీకి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని కార్యకర్తలు వాపోతున్నారు. ఇతర రెండు పార్టీలు కూడా ఇదే ఒరవడి అవలంబిస్తుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, వాటిని సొంత పార్టీగా భావించి పనిచేసిన వారిని పక్కనపెట్టి ఇతరులను బరిలోదించడమేంటని ప్రశ్నిస్తున్నారు,ఇందులో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కూడా ఉన్నాయి.

# ప్రాణమున్నంత వరకు ప్రజల మధ్యనే ఉంటా

సూర్య ధర్మపురి

ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు సేవ చేసే అదృష్టం కలిగిందని మీరు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజా సేవ చేయడంతో పాటు ప్రాణమున్నంత వరకు ప్రజల మధ్యే ఉంటానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మపురి మున్సిపాలిటిలోని 15వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ధర్మపురి ప్రజలు అధికారం ఇచ్చిన నాయకులు ఒక్క రోజు ప్రజల సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజల సమస్యలు మరిచిపోయి విలాసవంతమైన జీవితం గడిపారని మంత్రి అన్నారు. తాను ఎన్నికల్లో గెలిచినా ఓటమి చెందినా ప్రజల మధ్యనే ఉన్నానని అన్నారు. ధర్మపురి ప్రజలు ఇచ్చిన అవకాశంతో మంత్రి అయ్యే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. తాను బ్రతికి ఉన్నంత కాలం ధర్మపురి ప్రజల మధ్య ఉంటానని స్పష్టం చేశారు.

**- హామీలు మరచిన కేసీఆర్..**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2018లో ఎన్నికల ప్రచారానికి ధర్మపురి వచ్చిన సందర్భంగా అనేక హామీలు ఇచ్చారని మంత్రి గుర్తు చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి, అర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి ఒక్కటి నేరవేర్చాలేదని మంత్రి అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటిల్లో ఇప్పటికే నాలుగు గ్యారంటిలు అమలు చేస్తుందని రానున్న రోజుల్లో మిగిలిన రెండు హామీలు నేరవేర్చుతామని మంత్రి అన్నారు. రెండు హామీలు నేరవేర్చిన తరువాతనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని అన్నారు. రెండేళ్ల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చూట్టామని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా 695 మందికి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 154 మంది ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయడంతో పాటు ఇప్పటి వరకు రూ. 7 కోట్ల 70 లక్షలు చెల్లించామని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 327 మందికి రూ. 93 కోట్ల 75వేలు అందజేశామని మంత్రి తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వార 206 పేదలకు రూ. 2 కోట్ల6లక్షల 23వేలు అందజేశామని అలాగే గృహ జ్యోతి పథకం ద్వార 2,783 మంది లబ్ధిదారులకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందజేస్తున్నమని తెలిపారు. పట్టణంలో



542మంది రైతులకు రూ. 4 కోట్ల 2లక్షల 58 వేల రుణ మాఫీ చేశామని అన్నారు. 15 కుల సంఘాలకు కోటి 85 లక్షలతో కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. అలాగే టీఎఫ్ఐడీసీ, రూరల్ డెవలప్మెంట్, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్, సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

**- వార్డు అభివృద్ధి కోసం కాంగ్రెస్ కు మద్దతు..**

15వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన వద్లూరి సునిల్ తన నామినేషన్ ఉపసంహరించుకుంటున్నట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో ప్రకటించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సునిల్ ను పార్టీలోకి ఆహ్వానించారు. మసీద్ రాజేష్ తో పాటు మరి కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ముత్తారం ప్రధాన రహదారిపై పారుతున్న సాగునీరు

**- ప్రమాదపు అంచున వాహనదారులు**

సూర్య, ముత్తారం

ముత్తారం ప్రధాన రహదారిపై పారుతున్న సాగునీరు. ముత్తారం – బేగంపేట ప్రధాన రహదారిపై ప్రయాణం ఇప్పుడు సాహసంగా మారింది. ముఖ్యంగా మచ్చుపేట, మైదంబండ గ్రామాల మధ్య పంట పొలాలకు మళ్లించే సాగునీరు నేరుగా ప్రధాన రహదారిపైకి వచ్చి చేరుతోంది. దీనివల్ల రహదారిపై నీరు నిలిచిపోతుంది. ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఉన్న పొగమంచు కారణంగా రోడ్డు సరిగ్గా కనిపించకపోవడం, దానికి తోడు ఈ నీటి ప్రవాహం వాహనదారులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, రోడ్డుపైకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.





## కరీంనగర్ మేయర్, 3 ఛైర్మన్ పీఠాలు బీజేపీవే

**(మొదటి పేజి తరువాయి)**

టిక్కెట్ల విషయంలో అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్ లో 80 శాతంపైగా టిక్కెట్లు వారికే ఇవ్వాలని నిర్ణయిం చినట్లు పేర్కొన్నారు. గెలిచే అవకాశం లేని మిగిలిన స్థానాల్లో మాత్రమే ప్రత్యామ్నా య ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఆయా చోట్ల టిక్కెట్లు రాని బీజేపీ కార్య కర్తలు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీ పదవులిచ్చి వారికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తొందరపడి ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం కరీంనగర్ లోని శుభం కన్వెన్షన్ లో కరీం నగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంఛార్జీలు, కన్వీనర్లు, కో కన్వీనర్ల సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి, పార్టీ సీనియర్ నేతలు సాయిని మల్లేశం, గుజ్జ శ్రీను, ఇనుగొండ నాగేశ్వరరెడ్డి తదితరులు హాజర య్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులవల్లనేని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ఆగకూడదంటే బీజేపీకి ఓటేసి ఆశీర్వదించాలని కోరుతూ ఇంటిం టికీ ప్రచారం చేయాలని కోరారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేసే బాధ్యత కార్యకర్తలదేనన్నారు. టిక్కెట్ ఆశించి భంగపడిన కార్యకర్తలను సముదాయించి డివిజన్ లో బీజేపీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేసేలా చూడాలని కోరారు.

## ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి

**- బీఎల్ఓలు తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లాలి**

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి**

**- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

**- జిల్లాలో త్వరలోనే మ్యాపింగ్ పూర్తి చేస్తాం..**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లాలని తద్వారా సత్వరమే మ్యాపింగ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ, తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. 2002 వివరాలతో, ప్రస్తుత వివరాలు సరి పోల్చి మ్యాపింగ్ ప్రక్రియను తర్వాతగతిన పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ లు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ లు రోజువారీగా చేపట్టి ప్రోజెని మ్యాపింగ్ వివరాలను తమకు అందిస్తూ ఉండాలని పేర్కొన్నారు. బిఎల్ఓ లకు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎబిఎల్ఓ లు సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా పోలింగ్ బూత్ లలో ఈ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బూత్ లకు చెందిన బిఎల్ఓ లు అందరూ సమన్వయం చేసుకుంటే ఇబ్బందులు తొలుగు తాయని చెప్పారు. నిర్ణిత గడువులోగా ఈ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియలో తప్పులు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. 2002 ఓటర్ లిస్టు ప్రకారం కొత్త ఓటర్ లిస్టు మ్యాపింగ్ త్వరలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బిఎల్వోలతో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ పై సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ అర్బన్ లో మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎక్కడైతే మ్యాపింగ్ చేసుకొని వారు ఉంటారో వారిని వెంటనే మ్యాపింగ్ చేసుకునే విధంగా ప్రోత్సహించాల న్నారు. బి ఎల్ వో సూపర్వైజర్లు మ్యాపింగ్ తక్కువ ఉన్నచోట బీఎల్ఓ లతో కలిసి డోర్ టు డోర్ విజిట్ చేస్తూ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ లక్ష్యసాధనకు అధికారులంతా కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్ కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కుందారపు మహేష్, రమేష్ బాబు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత - మనందరి బాధ్యత

### - రోడ్డు భద్రతపై సిరిసిల్లలో విద్యార్థుల భారీ ర్యాలీ
### - ఘనంగా జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రోడ్డు భద్రత-మనందరి బాధ్యత అనే నినాదంతో శనివారం సిరిసిల్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా జిల్లా రవాణా శాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ జనజాగృతి ర్యాలీ విజయవంతమైంది. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల (జనవరి 1-31) ముగింపు వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని సుమారు వెయ్యి మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో 'మెగా ర్యాలీ'ని నిర్వహించారు. నిర్లక్ష్యాన్ని వీడి భద్రతా నియమాలు పాటించాలి

**- జిల్లా రవాణా శాఖ అధికారి వి. లక్ష్మణ్**

ర్యాలీ అనంతరం జరిగిన సభలో జిల్లా రవాణా శాఖ అధికారి వి. లక్ష్మణ్ మాట్లాడుతూ వాహనదారులు నిర్లక్ష్యాన్ని వీడాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. చాలా ప్రమాదాలకు మద్యం సేవించి నడపడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్



మాట్లాడటం, అతివేగమే ప్రధాన కారణాలని తెలిపారు. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**- భావితరాలకు మీరే దిక్సూచి**

**- అదనపు ఎస్పీ చంద్రయ్య**

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ,దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఇటీవలి కాలంలో యువత రోడ్డు ప్రమాదాల్లో మరణించడం ఆవేదన కలిగిస్తోందని, రేపటి సమాజంలో ప్రమాద రహిత రోడ్లను చూడాలంటే నేటి నుంచే విద్యార్థులు బాధ్యతగా మెలగాలని సూచించారు. సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ విద్యార్థుల ఉత్సాహం చూస్తుంటే "రోడ్డు మాది - భవిష్యత్తు మాది" అనే భరోసా కలుగుతోందని, ఈ స్ఫూర్తితో సమాజాన్ని చైతన్యపరచాలని కోరారు.

**- సామూహిక ప్రతిజ్ఞ**

అంబేద్కర్ చౌక్ వద్ద రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అక్కడి వాహనదారుల చేత 'రోడ్డు భద్రత నియమాలు పాటిస్తాం' అని సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.అంతకుముందు ఉదయం స్థానిక బతుకమ్మ ఘాట్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేతిలో ప్లకార్డులు పట్టుకుని, రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ సాగిన ఈ ప్రదర్శన పట్టణ వాసులను ఆలోచింపజేసింది.ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణ, పట్టణ ఎస్ఐలు, సహాయక మోటారు వాహన తనిఖీ అధికారులు రజని, పృథ్వీరాజ్ వర్మ, రవాణా శాఖ సిబ్బంది రమ్య, సౌమ్య, ప్రశాంత్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు

### - వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ - తల్లిదండ్రుల సమక్షంలో పోలీసుల కౌన్సెలింగ్

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కుతూ, మైనర్లు ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న ఘటనపై పోలీసులు సీరియస్‌గా స్పందించారు.ఒకే ద్విచక్ర వాహనంపై ఐదుగురు మైనర్లు ఎక్కి, మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ తోటి వాహనదారులను భయాందోళనకు గురిచేసిన సంఘటన పోలీసుల దృష్టికి వచ్చింది.దీనిపై స్పందించిన వేములవాడ టౌన్ పోలీసులు, సదరు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, వేములవాడ టౌన్



సిఐ మరియు ట్రాఫిక్ ఎస్ఐ సమక్షంలో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఒకే బైక్‌పై ఐదుగురు ప్రయాణించడం వల్ల వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని, ఇది ప్రాణాలకే ముప్పు అని పోలీసులు వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాలు నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరమని తెలిపారు. పిల్లల అల్లరిని ఉపేక్షించి వాహనాలు ఇస్తే, జరిగే అనర్థాలకు, చట్టపరమైన కేసులకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వకూడదనీ, పట్టణంలో రాష్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే ఇకపై కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులు లేదా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని సిఐ స్పష్టం చేశారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం


**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా గెలుపొందిన వారికి శనివారం ఎంపీడీవో శ్రీలేఖ, సర్పంచ్ మల్లారపు జోష్ణ అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ నరేశ్, బహుమతులను అందజేశారు. అనంతరం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గర్జనపల్లి సర్పంచ్ రాకేశ్, ఏఎంసీ ఛైర్మన్ రాముల నాయక్, ఏఎంసీ వైఎస్ ఛైర్మన్ లక్ష్మణ్, మదన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షత, అంటరానితనంపై పౌర హక్కుల దినోత్సవం

**సూర్య వీర్నపల్లి**



కుల వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సామల్ల దేవరాజు అన్నారు. వీర్నపల్లిలోని కంచర్ల గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, ఉప్ప సర్పంచ్ అబ్బనవేని లావణ్య, గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్, ప్రజలు ఉన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే నోటీసుల నాటకం

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం అత్యంత నీచమైన,ప్రతీకార రాజకీయ చర్య అని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు.శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించి కోట్లాది మంది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుళ్ళు బోతుతనానికి నిదర్శనమని విమర్శించారు.సిట్ నోటీసులు ఇవ్వడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ డ్రామా నడుస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక,పాలనలో విఫలమైన ప్రభుత్వం తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ నోటీసుల నాటకాన్ని తెరపైకి తీసుకొచ్చిందని అన్నారు.తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతారని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, కార్తికేయ, విష్ణు, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**సూర్య, వేములవాడ**



కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా కీలకంగా పనిచేస్తున్న నాయకుడు మెండే రాజు బిపార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు మెండే రాజుకు కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. వారి వెంట సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ గోలి మహేష్, పెద్ది రాజు, శ్రీనివాస్ రెడ్డి, హరీష్, మణి, శ్రీనివాస్ శివ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గద్దర్ జయంతి వేడుకలు

**- గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు**

**సూర్య, గంభీరావుపేట**



ప్రజా గాయకుడు విప్లవ రచయిత గద్దర్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జై భీమ్ చౌరస్తా వద్ద జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తన ఆట పాటలతో లక్షలాదిమందిని మేల్కొల్పిన గొప్ప గాయకుడు గద్దర్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్, నాయకులు రాజనర్సు, ప్రభాకర్, సాయి కుమార్, స్వామి, అనిల్, ప్రసాద్, చంద్రయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో లింగంపల్లి మమత - శ్రీనివాస్ చేరిక

**- 13వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ రోజు రోజుకు వేగం పుంజుకుంటుంది. ఈ సందర్భంగా లింగంపల్లి మమత-శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ ఇంచార్జి చల్మెడ నరసింహారావు పార్టీ కండువాతో ఆహ్వానించారు. 13వార్డు నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలువనున్నారు.

## సెస్ సహకారం తో గ్రామానికి నాణ్యమైన విద్యుత్

**- వేల్జిపురం సర్పంచ్ నవీన్ కుమార్**

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని వెల్జిపురం గ్రామంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, అధికారుల సహాయంతో లోవోల్టేజి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కారిస్తూ, గ్రామానికి నాణ్యమైన విద్యుత్ అందించేలా కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ పేర్కొన్నారు.శనివారం వెల్జిపురంలోని పదో వార్డులో లోవోల్టేజ్ కారణంగా విద్యుత్ సమస్యకు,వెంటనే స్పందించి లోవోల్టేజ్ సమస్యను అధిగమించడానికి సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి సహకారంతో సెస్ అధికారుల పర్యవేక్షణతో 25కేవిఏ(డిటిఆర్)ను అమర్చడం జరిగింది.ఈ సందర్భంగా సెస్ ఏఇ, లైన్ ఇన్ స్పెక్టర్ రాజేశం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ వార్డ్ మెంబర్ బొల్లారం ప్రసన్న కుమార్, సెస్ ప్రతినిధి జుర్ర రాజయ్య,హెల్పర్ నరేష్,జిపి హెల్పర్ దూడం కిషోర్,ఎనుగుల ఎల్లయ్య, కేశిరెడ్డి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 1 ఫిబ్రవరి 2026




# వేగ నియంత్రణతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

**- అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి - రోడ్డు భద్రతపై హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ**



**సూర్య జగిత్యాల**

ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, వాహనాల వేగాన్ని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలోని ఆర్డీఓ చౌరస్తాలో, పోలీస్ శాఖ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగంపై అవగాహన బైక్ ర్యాలీని అదనపు ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ ఏ క్యాంపెయిన్ ఫర్ సేఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ" అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజలు రోడ్డు ప్రయాణం సమయంలో సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవడం, డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసుకోవడమని పేర్కొన్నారు. వాహనాలను తక్కువ వేగంతో నడపడం, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడమే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధాన మార్గమని సూచించారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారని, దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగి ప్రమాదాలు కొంత మేరకైనా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 100 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆర్డీఓ కూడలి నుండి కొత్త బస్టాండ్ వరకు హెల్మెట్ ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, డి టి ఓ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, ఎం వి ఐ వెంకన్న, ఎఎంవిఐ అభిలాష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జంతు సంక్షేమ పక్షోత్సవం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జంతు సంక్షేమ పక్షోత్సవం కార్యక్రమం లో భాగంగా జగిత్యాల పట్టణంలోని పురానిపేట జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్. లత, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.ప్రకాష్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 14 నుండి జనవరి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవం ను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్.లత మాట్లాడుతూ ఈ పక్షోత్సవం ప్రధాన లక్ష్యం జంతువుల పట్ల మానవీయ దృక్పథాన్ని పెంపొందించడం, జంతు సంక్షేమం, ఆరోగ్యం, సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశువులకు తగిన ఆహారం, నీరు, నివాసం కల్పించడం, వ్యాధుల నివారణ, టీకాల ప్రాధాన్యత, జంతువులపై హింసను నివారించడం వంటి అంశాలపై మాట్లాడారు. పక్షోత్సవంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించి నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి. ప్రకాష్ వివరించారు. జంతువులు మన జీవన భాగస్వాములని, వాటి సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొంటూ, ఈ జంతు సంక్షేమ పక్షోత్సవ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని అధికారులు కోరారు. ఈ కార్య క్రమంలో సహాయ సంచాలకులు, డాక్టర్ మదన్ మోహన్, పశు వైద్య అధికారి డాక్టర్ నరేష్ గడ్డం, డాక్టర్ వాసు పావని, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతి, రామ కృష్ణ, చంద్ర శేఖర్, రవీందర్ కార్యాలయ సహాయకులు రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాసుని స్వామి కళ్యాణం కమనీయం

**- స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల రూరల్**

మండలం పైడిమడుగు గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వై.ఓపేతంగా నిర్వహిస్తున్నారు. స్వామివారి కల్యాణ వేడుకలలో పాల్గొని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జువాడి కృష్ణారావు పాల్గొని ముక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ అర్చకులు శేష వస్త్రాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావును ఆలయ కమిటీ పక్షాన శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండి ప్రజలు సుఖసం తోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్య కర్తలు గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకమునకు ఎస్సి విద్యార్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2025-26 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుచున్న "అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకము" ద్వారా షెడ్యూల్డు కులములకు చెందిన విద్యార్థులకు రూ.20 లక్షలు స్కాలర్షిప్ అందించుటకు నిర్ణయించడమైనదని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యుఎస్ఎ, యుకె, ఆస్ట్రేలియా, కెనడా, సింగాపూర్, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్, విశ్వవిద్యాలయాలలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న ఎస్సి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నమన్నారు. కావున, అర్హతగల విద్యార్థులు ఫిబ్రవరి



01 నుండి మార్చి 31 వరకు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్లో అందుబాటులో వుంటుందన్నారు. కావున విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షలతో పాటు, వీసా, టికెట్ ఫేర్లను కూడా మంజూ రి చేస్తామని ఇట్టి అవకాశమును వినియోగిం చుకోగలరని తెలిపారు.

**- విద్యార్థుల అర్హతలు**

జగిత్యాల జిల్లాకు చెందిన ఎస్సి కులమునకు చెందిన వారై ఉండాలి. సంవత్సర ఆదాయం రూ.5 లక్షలు మించి ఉండకూడదు. గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండాలి. పాస్ పోర్టు, విసా కలిగి ఉండాలి. విదేశీ విశ్వ విద్యాలయం యొక్క అడ్మిషన్ లెటర్ పొంది ఉండాలి. ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకమునకు అర్హులు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణకి పద్మశాలి సంఘ ఆహ్వానం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో జరిగే 50వ స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల కార్యక్రమాల సందర్భంగా జగిత్యాల పద్మశాలి సంఘ కార్యవర్గం ఎమ్మెల్సీ ఎల్ రమణని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు భోగ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గదాసు రాజేందర్, కార్యవర్గ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు అయిల్నేని సాగర్ రావు, పడిగేల గంగారెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలకు ప్రాముఖ్యత ఇవ్వాలి

**- పద్మశాలీ సేవా సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షుడు బోగ గంగాధర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలకు ప్రాముఖ్యత ఇచ్చి జనాబా ప్రాతిపధికన వార్డు స్థానాలు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పద్మశాలీ సేవా సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షుడు బోగ గంగాధర్ (జిఆర్) శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జగిత్యాల పట్టణంలో 32 వార్డులు ఉన్నప్పుడు 6 వార్డులు, 38 వార్డులు ఉన్నప్పుడు 13 వార్డులు పద్మశాలీలకు కేటాయించారన్నారు. అదే విధంగా జగిత్యాల పట్టణంలో ప్రస్తుతం 50 వార్డులు ఉన్నాయని, పట్టణంలో అత్యధిక జనాబా కలిగిన కులాల్లో రెండవ స్థానంలో ఉన్న పద్మశాలీలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డు స్థానాలు పద్మశాలీలకు కేటాయించేలా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపి పద్మశాలీలకు న్యాయం చేయాలని కోరారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేని కలిసిన నర్సింహులపల్లె సర్పంచ్

**సూర్య కొడిమ్యాల**



గ్రామ అభివృద్ధికి అవసం మైన మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు సహకరించాలని కోరుతూ నర్సింహులపల్లె గ్రామ సర్పంచ్ భూత్కూరి అర్చన-ప్రవీణ్ శనివారం రోజున స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, విద్యుత్, పారిశుధ్యం వంటి పలు కీలక అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ప్రభుత్వం నుంచి అందాల్సిన నిధులు మంజూరు చేయించి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ నరేష్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ రాజ నర్సింగరావు, అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

## జాతరకు ముస్తాబైన బీమేశ్వరాలయం

**- నేటి నుండి భీమేశ్వర జాతర మహోత్సవం**

**సూర్య,రాయికల్**




రాయికల్ పట్టణంలో ప్రసిద్ధి చెందిన భీమేశ్వర స్వామి జాతర మహోత్సవ వేడుకలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి. మొదటి రోజు ఆదివారం సాయంత్రం భీమేశ్వర స్వామి కళ్యాణం, సోమవారం ఉదయం స్వామి వారు భక్తుల దర్శనం,అనంతరం అన్నదానము,సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, మంగళవారం బీమేశ్వర స్వామి రథోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
ఆదివారం 1 ఫిబ్రవరి 2026





# రామగుండం బల్దియాలో 526 మంది అభ్యర్థులు, 719 నామినేషన్లు దాఖలు

## - బరిలో నిలిచేదెవరో అనే ఉత్కంఠ
## - బల్దియా ఎన్నికలను సవాలుగా తీసుకుంటున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్రంలో పురపాలక ఎన్నికల నామినేషన్ ల పర్వం శుక్రవారంతో ముగియడంతో, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ లకు 526 మంది అభ్యర్థులు 719 నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో అందరి దృష్టి ఆయా రాజకీయపార్టీలు అందజేసే బీ-ఫామ్‌ల పై నెలకొంది. రాజకీయ పార్టీల నుంచి టికెట్లు లభిస్తాయో లేదో అని ఆందోళన మధ్య కొంత మంది అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా కూడా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తో పాటు ఆయా పార్టీల నియోజకవర్గ ఇంచార్జ్ లను కలిసి బీ-ఫామ్‌లను సాధించేందుకు సర్వశక్తులు ఒడుతున్నారు. మరోవైపు ప్రధాన రాజకీయపార్టీలు రెబెల్స్‌ను బరిలో నుంచి తప్పించడంపై దృష్టి పెట్టాయి. స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన తమ పార్టీ నాయకులను నామినేషన్లు విత్‌డ్రా చేసుకునేలా బుజ్జగింపులు మొదలు



పెట్టాయి. దీంతో బల్దియా ఎన్నికల బరిలో ఎవరు నిలుస్తారో అన్న ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉండగా ఈసారి కూడా మేయర్ స్థానం ఎస్సీలకు రిజర్వుడు కావడంతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా అధికార కాంగ్రెస్ పార్టీ తో పాటు బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు, కనివిని ఎరుగని రీతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఆదరిస్తారనే గట్టి ధీమాలో ఆ పార్టీ అభ్యర్థులు ఉన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి తమ సత్తాను చాటుకోవాలనే ఆలోచనలు బీఆర్ఎస్ పార్టీ ఉండగా, కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలనే దిశగా బిజెపి చాప కింద నీరులా ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ప్రధాన రాజకీయ పార్టీలను నుంచి టికెట్లు ఆశించి బంగపడ్డ వారిని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉన్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తు పై పోటీ చేసేందుకు పెద్ద ఎత్తున అభ్యర్థులు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి మేయర్ అభ్యర్థి కరువవ్వడంతో సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ కలువల నారాయణ ను తెరపైకి తీసుకువచ్చి 43వ డివిజన్ నుంచి బరిలోకి దింపింది. అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి 46వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న మహంకాళి స్వామి పేరు వినిపిస్తుండగా, మాజీ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ 41 డివిజన్ నుంచి పోటీలో ఉన్నారు. మొత్తానికి నామినేషన్ల పర్వం ముగియడంతో అన్ని రాజకీయ పార్టీలు ప్రచారంపై దృష్టి పెట్టాయి. ఉన్న కొద్దిపాటి సమయాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఓటర్లను ఆకర్షించేందుకు అన్ని రకాల ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. మరోపక్క రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సవాలుగా తీసుకొని క్రింది స్థాయి నాయకత్వాన్ని సన్నద్ధం చేస్తున్నారు. ఎలాగైనా మెజారిటీ స్థానాలను సాధించే దిశగా రాజకీయ అస్త్రాలను ప్రయోగిస్తున్నట్లు తెలుస్తోంది.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే 'ప్రజా బాట'

**- ధర్మారం ఏడీఈ విజయ్ గోపాల్ సింగ్**

**సూర్య జూలపల్లి**




విద్యుత్ శాఖ అధికారులు ఇంటింటికీ తిరిగి వినియోగదారుల విద్యుత్ సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసమే'ప్రజా బాట' కార్యక్రమం చేపట్టినట్లు ధర్మారం ఏడీఈ విజయ్ గోపాల్ సింగ్ అన్నారు.మండల కేంద్రంలో వార్డులో శనివారం సర్పంచ్ పాతకుల అనూష ఆధ్వర్యంలో వార్డు సభ్యులు,విద్యుత్ శాఖ అధికారులు 'ప్రజాబాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు సభ్యులు తమ వార్డులోని అవసరమైన స్తంభాలు, లూస్ వైర్లు, రోడ్డుపై ఉన్న స్తంభాల సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో వోల్టేజ్ సమస్యలు, సరఫరాలో అంతరాయం,లూస్ వైర్లు,విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో లోపాలు,కరెంట్ వైర్లపై ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం,ఇండ్లపై నుంచి వెళ్తున్న లైన్లు,రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంభాల సమస్యలను పరిష్కరించాలని,అవసరమైన చోట నూతన స్తంభాల ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని సమస్యలు పరిష్కరించేందుకే'ప్రజాబాట కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని, ఇంకా ఎక్కడైనా సమస్యలు ఉంటే గ్రామ సర్పంచ్, విద్యుత్ అధికారులకు తెలుపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈ హరీష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాతకుల అనిల్,ఉప సర్పంచ్, కొప్పుల మహేష్, వార్డు సభ్యులు, మామిడిశెట్టి శ్రీనివాస్,ఆవుల రాజు,మల్లెత్తుల నర్సయ్య,గీస స్వప్న,మహ్మద్ అంకూస్,పాతకుల జోత్స్న, పంచాయతీ కార్యదర్శి అనంతుల లచ్చయ్య,లైన్ మెన్ సంపత్, జూనియర్ లైన్ మెన్ సతీష్, అలుబోజు విజయ్,నాయకులు నగునూరి సురేష్,మానుమండ్ల శ్రీనివాస్,బాణాల కొమురయ్య, బెజ్జంకి రమేష్,బండి రాజయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2న ఎలిగేడు మండల స్థాయి సీఎం కప్ క్రీడల ప్రారంభం

**సూర్య - ఎలిగేడు**

ఎలిగేడు మండల స్థాయి 2025-26 ఎడిషన్-2 సీఎం కప్ క్రీడలను ఫిబ్రవరి 2న జడ్పీహెచ్ఎస్ ఎలిగేడు పాఠశాలలో ప్రారంభించనున్నట్లు ఎలిగేడు ఎంపీడీవో భాస్కర రావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఎలిగేడు ఎంపీడీవో కార్యాలయంలో సీఎం కప్ క్రీడల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరించారు.ఈ క్రీడల్లో భాగంగా బాల, బాలికలకు వేరువేరుగా కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, తమ రిజిస్ట్రేషన్ ఫారం మరియు ఆధార్ కార్డును విధిగా వెంట తీసుకురావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేని వారికి పోటీల్లో పాల్గొనే అర్హత ఉండదని స్పష్టం చేశారు.సీనియర్ కబడ్డీ పోటీల్లో పురుషుల బరువు 85 కిలోల లోపు, మహిళల బరువు 75 కిలోల లోపు ఉండాలని తెలిపారు. జూనియర్ బాల, బాలికల విభాగాల్లో ఖో-ఖో, వాలీబాల్ తదితర క్రీడల్లో పాల్గొనే వారు 01-01-2008 తరువాత జన్మించి ఉండాలని పేర్కొన్నారు.అథ్లెటిక్స్ విభాగంలో అండర్-14 (సబ్ జూనియర్) బాలబాలికలకు ట్రయాథ్లాన్, కిడ్స్ జావలిన్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విభాగంలో 03-01-2011 నుంచి 02-01-



2013 మధ్య జన్మించిన వారు అర్హులని వెల్లడించారు. అండర్-16 బాల బాలికలకు 60 మీటర్లు, 600 మీటర్లు, లాంగ్ జంప్, షాట్ పుట్, జావలిన్ త్రో, 80 మీటర్ల హర్డిల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అండర్-18 బాలబాలికలకు 100 మీటర్లు, 400 మీటర్లు, లాంగ్ జంప్, షాట్ పుట్, 110 మీటర్ల హర్డిల్స్, 1 కిలోమీటర్, జావలిన్ త్రో, 4ఐ100 రిలే రేస్ ఉంటాయని చెప్పారు.అండర్-20 బాలబాలికలకు 100, 200, 400, 800, 1500, 3000 మీటర్లు, షాట్ పుట్, లాంగ్ జంప్, జావలిన్ త్రో, డిస్కస్ త్రో, 110 మీటర్ల హర్డిల్స్, 4ఐ400 రిలే రేస్ నిర్వహించనున్నట్లు తెలిపారు.సీనియర్ పురుషులు, మహిళల విభాగంలో 100 మీటర్లు, 400 మీటర్లు, లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీలు ఉంటాయని ఎంపీడీవో వివరించారు.ఈ సమావేశంలో ఎలిగేడు మండల తహసీల్దార్ యాకయ్య, ఎంఈఓ నరేంద్ర చారి, ఏఎస్ఐ శ్రీనివాస్, మండల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

**సూర్య - పెద్దపల్లి రూరల్**

ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కోరుతూ ఫిబ్రవరి 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.కుమారస్వామి, కాంపెల్లి లక్ష్మణ్ కోరారు. సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధా నాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించె మార్చ్ టు ఫాస్ట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఉపాధ్యాయులందరు ఆ రోజు ఉదయం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని కోరారు.జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, వివిధ జాతీయ సంఘాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## సీఎం కప్ పోటీలు రేపటినుండి ప్రారంభం

**సూర్య ఓదెల**

సీఎం కప్ క్రీడలు ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో సోమ, మంగళ వారాల్లో నిర్వహించబడతాయని ఎంఈఓ రమేష్ తెలిపారు. రెండవ తారీఖున ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలు ఉంటాయని. మూడవ తేదీన అథ్లెటిక్స్ ఉంటాయని క్రీడాకారులు టీం గేమ్లలో పాల్గొనేవారు ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం 10 గంటలకు రిపోర్ట్ చేయాలని, అథ్లెటిక్స్ లో పాల్గొనే క్రీడాకారులు ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 10 గంటలకు రిపోర్ట్ చేయాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న ఫారం, ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకురావాలని తెలిపారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన

**సూర్య-సుల్తానాబాద్**




మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం, కౌంటర్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లను డీసీపీ రాంరెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణలు సందర్శించారు.ఎన్నికల సామగ్రి భద్రత, సిబ్బంది ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియకు అవసరమైన మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీరి వెంట సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, మున్సిపల్ కమిషనర్ రమేష్, రాజయ్య ఉన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త తీసుకున్నాం

**- ఎస్సై కొట్టే ప్రసాద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

శ్రీ సమ్మక్క సాలమ్మ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. విధులు నిర్వహించిన వారిని ఎస్సై కొట్టే ప్రసాద్ అభినందించారు. కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలో ఈ నెల 27 నుంచి ప్రారంభమైన జాతరకుగాను మా పోలీసు సిబ్బందితో పాటు సింగరేణి ఎస్ అండ్ పిసి & సోలార్ సెక్యూరిటీ తమ విధులను నిర్వహించడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. పోలీస్ శాఖ నుండి ఏఎస్ఐలు భూక్య బాలాజీ నాయక్, ఖలీల్ ఖాన్, పోలీసు శాఖ వారు జంగిలి రమేష్, దాసి సతీష్, శ్రీనివాస్, శ్రీలత, అలాగే సింగరేణి ఎస్ అండ్ పిసి యాకూబ్ జాని, మద్దూరి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, గరిగంటి సంతోష్, పిడుగు రాజ్ కుమార్, బి.సుధాకర్, సోలార్ సెక్యూరిటీ సిబ్బంది ఏలువాక వెంకన్న, ఎం సత్యనారాయణ, కేఎం రవికుమార్, బండి తిరుపతి, సంఘ మహేష్‌లు తమ విధులకు న్యాయం చేశారని ఎటువంటి గొడవలు కాకుండా వారు నిరోధించారని పేర్కొన్నారు. తల్లి సారమ్మ తెచ్చే సమయంలో తాను వెంట ఉండి యువకులను ప్రోత్సహిస్తూ సారలమ్మ తల్లిని తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో గత నాలుగు రోజులుగా జాతర ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని పేర్కొన్నారు.



# ఇండ్లపై ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు

## - లక్షల రూపాయల డిడి... - లేదంటే యాభై వేయిల రూపాయలు డిమాండ్
## - ప్రాణాలు పోతేనే స్పందిస్తారా... అంటున్న బాధితులు

**సూర్య చిగురుమామిడి**

ఇండ్లపై నుంచి వెళ్లే విద్యుత్ తీగలు ప్రజలకు నిత్యం ప్రాణ సంకటంగా మారాయి.ప్రజలు నివసిస్తున్న ఇండ్లపై నుండి విద్యుత్ తీగలు, ఇండ్లు నిర్మించుకునే స్థలాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌లు,విద్యుత్ పోల్లు నిర్లక్ష్యంగా వేయడంతో క్షణం క్షణం భయం భయంగా నివసిస్తున్నారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలోని బస్టాండ్ చౌరస్తాలో పిల్లి కొమురయ్య ఇంటిపై 11కెవి విద్యుత్ వైర్లతోపాటు ఇతరుల వాణిజ్య అవసరాల కోసం డిటిఆర్ ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ వైర్లను వేశారు. కొమురయ్య ఇంటి పక్కనే పిల్లి రమేష్ అనే రైతు నూతనంగా నిర్మించుకుంటున్న ఇల్లు నిర్మాణం సైతం విద్యుత్ వైర్ల కారణంగా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను,డిటిఆర్ ట్రాన్స్ఫార్మర్‌ను వెంటనే తొలగించి తమను ప్రాణాలతో కాపాడాలని బాధితులు కొమురయ్య,రమేష్‌లు అధికారులను వేడుకుంటున్నారు.గతంలో నవాబుపేట గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా ప్రమాదాలు జరిగాయని,ప్రాణాలు పోతే తప్ప విద్యుత్ శాఖ అధికారులు స్పందించే విధంగా లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రానైట్ క్వారీ కోసం అడుగడుగున విద్యుత్ పోల్స్ ను వేస్తుంటే అడ్డుకున్న తమకు కల్లిబొల్లి మాటలు చెప్పి విద్యుత్ పోల్లను వేసినట్లు చెప్పారు.విద్యుత్ పోల్స్ ను అక్కడినుండి వేరే చోటికి మార్చాలంటే 2లక్షల 15వేల రూపాయల డిడి తీయాలని అధికారులు చెప్పినట్లు వెల్లడించారు.తాము ఉండే స్థలాలు అమ్ముకున్న అంత డబ్బు రాదని, ఇతరుల వాణిజ్య అవసరాలకు తమ నివాసస్థలాల్లో డీటీఆర్ ను వేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి తమ ఇండ్లపై నుండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను, డిటిఆర్ ట్రాన్స్ఫార్మర్ ను వెంటనే తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సమస్యలు చెప్పుకుందాం అంటే గ్రామంలో హెల్పర్,లైన్ మెన్, లైన్ ఇన్స్పెక్టర్ ఎవరు అందుబాటులో ఉండటం లేదని, ప్రైవేటు వ్యక్తుల చేత గ్రామంలో డ్యూటీలు చేయిస్తూ నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తున్నారని వారు ఆరోపించారు.



# కార్పొరేషన్ ఎన్నికల్లో రెపరెపలాడేది కాంగ్రెస్సే

## - బీఆర్ఎస్ బిజెపి భూస్థాపితమే
## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు
## - కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

**సూర్య కరీంనగర్**

కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి నగరపాలక సంస్థపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి భూస్థాపితం కావడం ఖాయమైందని విమర్శించారు. ఆ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు.కరీంనగర్లో శనివారం రాజేందర్ రావు సమక్షంలో 34 డివిజన్ నుండి పూర్ణచందర్, 47 నుండి బండి సురేందర్ గౌడ్,49 డివిజన్ నుండి పద్మశ్రీ కాంగ్రెస్ లో చేరారు. బీఆర్ఎస్ నుంచి జేల్లోజు జ్యోతి శ్రీనివాస్ నుంచి కాంగ్రెస్లో



చేరారు. వారందరికీ రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ బిజెపి కార్పొరేషన్ ఎన్నికల్లో కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు. ప్రజలు వారిని నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పని చేయాలని రాజేందర్ రావు సూచించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అభ్యర్థులంతా మంచి మెజార్టీతో విజయం సాధించబోతున్నారని రాజేందర్ రావు తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు.

## జమ్మికుంటలో మూడు నామినేషన్లు తిరస్కరణ

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపాలిటీకి దాఖలైన నామినేషన్లలో సోమవారం స్క్రూటీనిలో మూడు నామినేషన్లు తిరస్కరించారు 210 మంది అభ్యర్థుల ద్వారా మొత్తం 341 నామినేషన్లు రాగా స్క్రూటీని అనంతరం 207 నామినేషన్లు ఆమోదించారు. కాంగ్రెస్ తరపున 55, బిజెపి తరపున 52, బిఆర్ఎస్ తరఫున 41, సిపిఎం తరుపున 2, బిఎస్పీ తరఫున 4, జనసేన ఫార్వర్డ్ బ్లాక్ తరఫున 22, స్వతంత్ర అభ్యర్థుల 31 నామినేషన్‌లు ఆమోదించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటనలో తెలిపారు.

## “జనం” నుండి “వనం”లోకి “వనదేవతలు”

### - ముగిసిన “సమ్మక్క సారలమ్మ” జాతర..

**సూర్య రామడుగు**



సమ్మక్క సారలమ్మ జాతర ఈ నెల 28న ప్రారంభమై 31తో ముగిసింది.. రామడుగు మండల కేంద్రంతోపాటు షానగర్ గుండి గోపాలరావుపేట తిరుమలాపూర్ వెలిచాలలో సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగాయి.. బుధవారం సారలమ్మ గురువారం సమ్మక్క శుక్రవారం భక్తుల కోసంవన దేవతలను గద్దెలపైదర్శనం కోసం ఉంచారు. శనివారం తిరిగి సమ్మక్క సారలమ్మ వన దేవతలను వనంలోకి తీసుకువెళ్లారు. నాలుగు రోజులపాటు సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిలువెత్తు బంగారంతో కోరిన కోరికలు తీర్చాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు - గోలపు కొమురయ్య గౌడ్, మేడి శ్రీనివాస్ గౌడ్, గోనెపల్లి అంజయ్య గౌడ్, సర్పంచులు వీర్ల నర్సింగరావు, ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి, గుమ్మడి మల్లేశం, మోడీ రవీందర్, ఎండి మోయిజ్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**



ముస్లిం అధికారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ముస్లిం మైనారిటీ నాయకులు హుజురాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఒక అధికారి మతాన్ని ప్రస్తావించడం ఆయనకు సరికాదని అన్నారు. అమర్యాదగా వ్యవహరించి దూషించిన ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని కోరారు. మైనారిటీలకు ఆయన క్షమాపణ చెప్పాలని అన్నారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనారిటీలు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ 341 నామినేషన్లు

**సూర్య జమ్మికుంట**




జమ్మికుంట మున్సిపాలిటీకి చివరి రోజున భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి గురువారం వరకు 99 నామినేషన్లు రాగా చివరి రోజున 30 వార్డులలో ప్రధాన పార్టీలయినా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులతో పాటు పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో నామినేషన్లను దాఖలు చేశారు పది కౌంటర్ల ద్వారా 30 వార్డులలో నామినేషన్లను అధికారులు స్వీకరించారు కాగా నామినేషన్లు స్వీకరించడానికి ఐదు గంటల వరకు గడువు ఉండడంతో అంతకు ముందు వచ్చిన అభ్యర్థులందరి నామినేషన్లను స్వీకరించారు అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండడంతో ఐదు గంటలు దాటినా మరో నాలుగు గంటల పాటు నామినేషన్‌లు స్వీకరించారు మొత్తం 341 నామినేషన్లు రాగా అందులో కాంగ్రెస్ తరపున 80, బీజేపీ తరపున 79, బిఆర్ఎస్ తరఫున 64, బిఎస్పి తరఫున ఆరు, సిపిఎం తరపున రెండు, రిజిస్టర్ పార్టీలు 44, ఇండిపెం డెంట్లు 66 నామినేషన్లు దాఖలు పరిచారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 56% టికెట్లు కేటాయించాలి

### - దొగ్గలి శ్రీధర్

**సూర్య కరీంనగర్**



తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 56 శాతం టికెట్లు కేటాయించాలని అన్ని ప్రధాన పార్టీలు కట్టుబడి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు. బీసీలకు రాజకీయంగా న్యాయం జరగాలంటే పార్టీలు చిత్తశుద్ధితో నిర్ణయం తీసుకోవాలని, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఆయన కోరారు. చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే తీవ్ర ఉద్యమాలకు సిద్ధమని హెచ్చరించారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నామినేషన్లు వేసిన 66 డివిజన్ల స్వతంత్ర అభ్యర్థులు ఎవ్వరూ విరమించుకోకుండా పోటీలో నిలిచి తమ సత్తా చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. డివిజన్లలో మార్పు రావాలంటే కొత్తవారు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

## వన దేవతలకు మొక్కలు చెల్లించుకున్న ఎస్ఐ తిరుపతి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సమ్మక్క - సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పరిపాటి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పోతిరెడ్డిపల్లి గ్రామంలో సమ్మక్క - సారలమ్మ జాతర నిర్వాహలకు కావలసిన ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వం సిద్ధం చేయడం ఆనవాయితీగా ప్రతి సంవత్సరం వస్తుంది. మూడు రోజులపాటు భక్తుల పూజలు అందుకున్న వనదేవతలను కోయ పూజారులు జనం నుండి వనంలోనికి తీసుకొని వెళ్లారు. మూడు రోజులపాటు జాతర అంగరంగా వైభవంగా జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా పరిపాటి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ ఎంపిటిసి వంగపల్లి రాజిరెడ్డి కుటుంబానికి పరామర్శ

**సూర్య కొత్తపల్లి**



అనంతపల్లి మాజీ ఎంపిటిసి వంగపల్లి రాజిరెడ్డి నాన్న వంగపల్లి కేశవరెడ్డి కరీంనగర్ నగరంలోని రేకుర్తిలో వారి నివాసంలో కన్నుమూశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి వారి పార్థివ దేహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆయన పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**



కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డం సుధాకర్ గారి జన్మదిన వేడుకలను టీఎన్జీవోల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఏవో గడ్డం సుధాకర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా ఉద్యోగులందరికీ సమర్థవంతంగా సేవలందిస్తూ పరిపాలనలో ప్రత్యేక గుర్తింపు పొందారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో భాగంగా టీఎన్జీవోలు ముద్రించిన డైరీలను రెవెన్యూ ఉద్యోగులకు అందజేశారు. కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘ్యం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, విజయ్ మాధవి, రాజేష్ భరద్వాజ్, కమలాకర్, హస్గర్, శ్రీనివాస్ రెడ్డి, రాజమల్లయ్య, పత్యం శ్రీనివాస్, జగన్ గౌడ్, తిరుమల్ రావు, రాజేశ్వరరావు, మల్కా రాజు, బషీరు, లచ్చన్న, శంకర్ నారాయణ, సాయి బాలాజీ, కిషన్‌లతో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

## మున్సిపల్ ఎన్నికలలో బీసీలు సత్తా చాటాలి

**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో బీసీలు అన్ని మెజారిటీ స్థానాలలో పోటీచేసి విజయం సాధించాలని బీసీల సత్తా చాటాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్ర మౌళి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ లు అన్ని మున్సిపాలిటీలలో బీసీల బలం పెరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన సమ్మక్క – సారలమ్మ జాతర

## - వన ప్రవేశం చేసిన తల్లి బిడ్డలు

**సూర్య, హుజురాబాద్**

భక్తుల కొంగుబంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే తల్లి బిడ్డలుగా భావించే సమ్మక్క – సారలమ్మ జాతర తల్లి బిడ్డలు శనివారం వన ప్రవేశం చేయడంతో ముగిసింది. ఈనెల 28న సారలమ్మ రాకతో ప్రారంభమైన సమ్మక్క జాతర 29న సమ్మక్క గద్దెకు చేరింది. శుక్రవారం తల్లి, బిడ్డలు గద్దెలపై కొలువు తీరడంతో భక్తులు తమ మొక్కులు అప్పు చెప్పడానికి భారీ ఎత్తున తరలివచ్చారు. మరి కొంతమంది గురువారం రాత్రి అక్కడే బస చేసి మరుసటి రోజు ఉదయం సమ్మక్క – సారలమ్మలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తమ మొక్కులను చెల్లించుకున్నారు. శివసత్తుల నృత్యాలతో సమ్మక్క జాతర ప్రాంగణం భక్తి భావంతో నిండిపోయింది. శనివారం జాతర ముగింపు రోజున కోయ పూజారులు వారి సాంప్రదాయం ప్రకారం సమ్మక్కలు – సారలమ్మను ప్రత్యేక పూజలు అనంతరం డప్పుచప్పుళ్ల మధ్య వన ప్రవేశం చేయించారు. సమ్మక్క – సారలమ్మ ఇల్లు వన ప్రవేశం చేస్తున్న సమయంలో చాలా మంది భక్తులు భక్తి పారవశ్యంతో వారికి మళ్లీ రెండేళ్ల వరకు తమను చల్లగా చూడాలని, మళ్లీ వచ్చే జాతరకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని వేడుకున్నారు. సమ్మక్క జాతర కమిటీ చైర్మన్ గంట కిరణ్ రెడ్డి, డైరెక్టర్లు, దేవాదాయ శాఖ అధికారులు జాతర ముగింపును సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో అన్ని రకాల ఏర్పాట్లను చేశారు. భక్తులు సమ్మక్క – సారలమ్మలను దర్శించుకోవడానికి వచ్చిన సమయంలో గద్దెల వద్ద వాగ్దేవి డిగ్రీ కళాశాల, వివేఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలను అందించారు. కాగా జాతర సమయంలో ఎప్పటికప్పుడు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం శుభ్రం చేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూశారు. వైద్య, ఆరోగ్యశాఖ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం, పోలీస్ శాఖ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీవ్రంగా కృషి చేశారు. విద్యుత్ శాఖ సైతం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూశారు.



# కరీంనగర్‌లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఐదుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటు కార్యాలయం నుండి ఏవో వై.వి. మునిరామయ్య, మహిళా పోలీసు స్టేషన్ నుండి ఎస్సై చల్ల రాజన్న, ట్రాఫిక్ పి.ఎస్. నుండి మహమ్మద్ ముస్తఫా, ఏ.ఆర్. పోలీస్ హెడ్ క్వార్టర్స్ విభాగం నుండి, ఏఆర్ ఎస్సైలు ఖలీల్, మహమ్మద్ బాషు పదవీ విరమణ పొందారు.కరీంనగర్ అడిషనల్ డీసీపీ పరిపాలన వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అడిషనల్ డీసీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన ఇరువురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లు వెంకటరమణ, సిఐస్పి ఏసీపీ శ్రీనివాస్, సిఐస్పి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ రజినీకాంత్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## వావిలాలపల్లి కాలనీవాసులతో మాజీ ఎంపీ భేటీ

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ మున్సి పల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 51వ వార్డు వావిలాలపల్లి ప్రాంత వాసులతో శనివారం మాజీ ఎంపీ,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బోయి నపల్లి వినోద్ కుమార్ కలిశారు. మున్సిపల్ ఎన్నికల్లో 51 వ వార్డు నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేస్తున్న మేచినేని అశోక్ రావుని భారీ మెజారిటీతో గెలిపించాలని వినోద్ కుమార్ కాలనీవాసులను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ మధుసూదనరెడ్డి, సంపత్,సాయికృష్ణ, అంజి తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన మండల విద్యాధికారి

**సూర్య, గంగాధర**

గంగాధర మండలం ఉప్పరమల్యాల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న కాంప్లెక్స్ సమావేశం భోజన విరామ సమయంలో మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు పిఆర్‌టియూ తెలంగాణ వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోమటి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో పి.ఆర్.టి.యూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిందం రమేష్, పి ఆర్ టి యూ తెలంగాణ గంగాధర మండల అధ్యక్షులు మొగిలి కాంతయ్య, పి ఆర్ టి యూ తెలంగాణ నాయకులు, మండలంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

## ఆర్థిక సహాయం

**సూర్య, కరీంనగర్**



మేము సైతం యువసేన ఫౌండేషన్, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఒక కుటుంబంలో వారి యొక్క చిన్నారి సిరి చందన వెన్నుపూస సమస్యతో ఇబ్బంది పడుతున్న సందర్భంగా వారి యొక్క ఆపరేషన్ అవసరాల నిమిత్తం ఆరు లక్షలు అవసరం ఉన్నందున వారికి దాతల సహకారంతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. చిన్నారి, వారి యొక్క కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మరియు మహిళా సంఘ అధ్యక్షు రాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## శోభాయాత్ర ఏర్పాట్లు పరిశీలించిన సుడా చైర్మన్

**సూర్య, కరీంనగర్**



మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల చివరి ఘట్టం శోభాయాత్ర ఆదివారం సాయంత్రం 7 గంటలకు మార్క్ ఫెడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవోపేతంగా సాగుతుందని ఈ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యే అవకాశం పొందాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. మార్క్ ఫెడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పరిశీలించి ఎండోమెంట్, మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. వంశపార ట్రస్టు సభ్యులు చకిలం గంగాధర్,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఉత్సవ కమిటీ సభ్యులు సిరిపురం మనోజ్,కోమళ్ళ శిరీష,ఉప్పల బాలాజి, స్వప్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నామినేషన్లు తిరస్కరణ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీకి జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికల్లో ఈ నెల 30 వరకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లలో మూడు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ ముసబ్ అహ్మద్ అన్నారు. 24వ వార్డుకు చెందిన మాసాడి సమ్మారావు, మాసాడి సంపత్ రావు రెండు నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని, వీరు ఆదివారం ఆర్డీఓకు విజ్ఞప్తి చేసుకోవచ్చని ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు నామినేషన్లు తిరస్కరించాలా అంగీకరించాలా తెలుస్తుందని అన్నారు.

## మేడారంలో జాతర రద్దీని పర్యవేక్షిస్తున్న కరీంనగర్ రీజనల్ మేనేజర్

**సూర్య, కరీంనగర్**



ములుగు జిల్లా మేడారంలోని మేడారం బేస్ క్యాంపులో ప్రయాణీకుల రద్దీని కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజు,డిప్యూటీ రీజనల్ మేనేజర్లు ఎస్. భూపతిరెడ్డి, పి.మల్లేశం, డిపో మేనేజర్లు ఎం.నాగభూషణం, గోదావరిఖని, ఎం.శ్రీనివాస్, కరీంనగర్–2, వి.శ్రవణ్ కుమార్, మంథని ఎ ప్రకాశ రావు, సిరిసిల్ల బి.శ్రీనివాస్, వేములవాడ డిపోలతో కలిసి గత మూడు రోజులుగా మేడారంలో వుండి పర్యవేక్షించారు.

## కార్పొరేషన్ ఎన్నికల ఎన్నికల ప్రచారంలో సుడా చైర్మన్

**సూర్య, తిమ్మాపూర్**




మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా శనివారం అల్గునూర్‌లో మానకొండూరు ఎంఎల్ఏ కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి గడప గడపకూ ప్రచా రంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## విప్రో ఎర్తియన్ జాతీయ అవార్డు-2025 సాధించిన పారమిత విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**

నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు మిహా ముబారక్,ఎస్.సాన్విక, జి.అధితి, వి.అమోఘ సాయి, ఎస్. జయ కృష్ణ తమ గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో చేపట్టిన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టుకు విప్రో ఎర్తియన్ జాతీయ అవార్డు–2025 సాధించారు.బెంగళూరులోని అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ సీఈఓ అనురాగ్ బెహార్, విప్రో గ్లోబల్ హెడ్ ఆఫ్ సస్టైనబిలిటీ పి.ఎస్. నారాయణ్ చేతులమీదుగా ట్రోఫీ, సర్టిఫికెట్లు అందుకున్నారు. సంస్థాగత స్థాయిలో పాఠశాలకు రూ.50,000 నగదు బహుమతి లభించింది. దేశ వ్యాప్తంగా ఎంపికైన 25 జట్లలో తెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక జట్టు పారమిత పాఠశాల కావడం విశేషం.ఈ విజయంపై పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తదితరులు విద్యార్థులు, గైడ్ టీచర్‌ను అభినందించారు.



# ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపిస్తా

## - 15వ వార్డు అభ్యర్థి యాదగిరి నాయక్

**సూర్య, హుజురాబాద్**

15 వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని, అందరి సహకారంతో తాను వార్డును మరింత అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బర్మావత్ యాదగిరి నాయక్ అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో తన అబిమానులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరిగి తనను గెలిపించాలని కోరారు. గతంలో తాను రెండుసార్లు రెండో వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసి విజయం సాధిం చానని ఆ వార్డును అభివృద్ధి చేయడం జరిగి ందని, రిజర్వేషన్ మార్పు వల్ల తాను 15వ వార్డులో పోటీ చేస్తున్నానని అన్నారు. గతంలో తాను చేసిన అభివృద్ధి వల్ల అవార్డు ప్రజలు తనను రెండుసార్లు గెలిపించారని, ప్రస్తుతం 15వ వార్డులో పోటీ చేస్తూ మీసేవ కోసం ముందుకు వచ్చానని అన్నారు. తాను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిధుల నుండి వాడు అభివృద్ధికి కృషి చేస్తానని, వార్డులోని సమస్యలను




ప్రాధాన్యత క్రమంగా అందరినీ కలుపుకొని పరిష్కరించడంలో ముందుంటానని అన్నారు. ఎన్నికలు అనగానే ఓట్ల కోసం వచ్చే నాయకుడిలా కాకుండా తాను ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ ఉంటానని అన్నారు. అందువల్లనే గతంలో రెండో వార్డు ప్రజలు తనను గెలిపించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న 15వ వార్డులో సైతం తాను ప్రజలకు అందు బాటులో ఉంటూ వార్డు సమస్యలు పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, మాజీ మార్కెట్ చైర్ పర్సన్ బి. రమాదేవి, శంకర్, తిరుపతి పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# టికెట్ ఇస్తే.. సరి లేకపోతే గోడ దూకేస్తాం

## - అన్ని పార్టీలకు ఇదే తలనొప్పి

**సూర్య, హుజురాబాద్**



టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆ పార్టీ టికెట్ ఇవ్వకపోతే వెంటనే ఇంకొక పార్టీకి మారడానికి సిద్ధంగా ఉన్నారు. దరఖాస్తు చేసుకున్న పార్టీ టికెట్ ఇస్తే సరి... లేకపోతే మరో పార్టీ అభ్యర్థిగా అవతారం ఎత్తడానికి సిద్ధ పడుతున్న ఆశావాహులతో అన్ని పార్టీలకు తలనొప్పులుగా మారాయి. హుజురాబాద్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి, బీఎస్పీ, ఫార్వర్డ్ బ్లాక్ తో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా 189 మంది నామినేషన్లు దాఖలు చేశారు. జనవరి 28 నుండి నామినేషన్ల ప్రారంభం కావడంతో మొదటి రోజు కేవలం 15 నామినేషన్‌లే వేశారు. రెండవ రోజు 73 నామినేషన్లు, మూడవరోజు 211 నామినేషన్లు దాఖలు అయ్యాయి కాగా ఒక్కో అభ్యర్థి రెండు కంటే ఎక్కువ నామినేషన్ వేయడంతో మొత్తం 304 నామినేషన్లు అయ్యాయి. చాలామంది అభ్యర్థులు ఒక్క పార్టీ అభ్యర్థిగా కాకుండా రెండు పార్టీల అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు మరి కొంతమంది ఒకటి రాజకీయ పార్టీ మరొకటి ఇండిపెండెంట్ గా నామినేషన్ వేశారు. ఒకవేళ కనుక మొదట అనుకున్న రాజకీయ పార్టీ తమకు టికెట్ ఇవ్వకపోతే వెంటనే మరొక పార్టీ నుండి టికెట్ వచ్చేలా ఇప్పటినుండే ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో రాజకీయ పార్టీల టికెట్ కోసం క్రియాశీల కార్యకర్తలు పోటీలు పడి నామినేషన్లు దాఖలు చేసేవారు కానీ టికెట్ ఒకరికి రావడంతో మిగతావారు పార్టీ నాయకులతో వాగ్వాదం చేసేవారు మరోసారి మీకు న్యాయం చేస్తామని హామీ ఇస్తే వారు అదే పార్టీలో ఉండేవారు. ప్రస్తుతం రాజకీయాల్లో ఉండే కొత్త నాయకులు ముందే రాజకీయ పార్టీల నాయకులకు అల్టిమేటశీ ఇస్తున్నారు.. మీరు టికెట్ ఇస్తారా లేకపోతే నా దారి నేను చూసుకోవాలా...? అని ఎలాంటి శషబిషం లేకుండా రాజకీయ పార్టీల అధిష్టానానికి స్పష్టం చేస్తున్నారు. రాజకీయ పార్టీలు సైతం మొదటి నుండి తమ పార్టీని నమ్ముకొని పనిచేసిన వారిని కాదని అన్ని " బలాలు " ఉన్న వ్యక్తికి పిలిచి మరి టికెట్లు ఇస్తున్నాయి. పార్టీని నమ్ముకుని పనిచేసిన కూడా తమకు టికెట్లు ఇవ్వడంలో అధిష్టానం డబ్బునే పరిగణలోకి తీసుకుంటున్నారని నిజమైన పార్టీ కార్యకర్తలు మదన పడుతున్నారు. దీంతో ఎవరు ఏ పార్టీలో ఉంటారు ఎప్పుడు మారుతారు తెలియని అయోమయ పరిస్థితి ప్రజల్లో నెలకొంది. పార్టీ నియమ నిబంధనలు కానీ, సిద్ధాంతాలపై నిబద్ధత గాని లేకుండా ఉన్న వ్యక్తుల సంఖ్య పెరగడంతో ఇలాంటి దుస్థితి దాపురించిందని పలువురు ప్రజాస్వామ్యవాదులు ఆవేదన చెందుతున్నారు.

# సిరిసిల్లలో ఎన్నికల తనిఖీలు

## -రగుడు చెక్‌పోస్ట్ వద్ద 2.3 కిలోల వెండి పట్టివేత - సరైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసిన అధికారులు

## - ఓటర్లను ప్రలోభపెడితే కఠిన చర్యలు: టౌన్ సీఐ కృష్ణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలీస్ యంత్రాంగం నిఘాను కట్టుదిట్టం చేసింది. ఇందులో భాగంగా శనివారం సిరిసిల్ల టౌన్ పరిధిలోని రగుడు ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీగా వెండి పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం రగుడు చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఎస్‌టీ బృందం చేపట్టిన వాహన తనిఖీల్లో కారును సోదా చేయగా వెండి పట్టుబడింది. కారులో జగిత్యాల జిల్లా, మెట్‌పల్లికి చెందిన తోగిటి సత్యనారాయణ వద్ద ఎలాంటి ఆధారాలు, లెక్కలు లేని సుమారు 2.342 కిలోల వెండి పట్టగోలుసులు ఉన్నట్లు గుర్తించారు.ఎన్నికల నిబంధనల ప్రకారం, ఆ వెండిని ఎస్ఎస్‌టీ టీమ్ ఇన్‌చార్జ్ జి. ఆనంద్, ఏపీవో , సాక్షుల సమక్షంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వెండిని ఎక్కడి నుండి తెస్తున్నారు? ఎవరికి తరలిస్తున్నారు? అనే కోణంలో తదుపరి దర్యాప్తు చేస్తున్నట్లు సిరిసిల్ల టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. కృష్ణ తెలిపారు.



### ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు తప్పవు

**- టౌన్ సిఐ కృష్ణ**

మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం లేదా ఇతర విలువైన వస్తువులు అక్రమంగా రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని సీఐ కృష్ణ హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ రవాణాపై ప్రజలకు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కార్పొరేట్ కు దీటుగా మెరుగైన సేవ అందించాలి..

## - ప్రజలంతా ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలి..

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అధునాతన వైద్య పరికరాల పరిశీలన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అధునాతనమైన వైద్య పరికరాలతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శనివారం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అధునాతన వైద్య పరికరాలను పరిశీలించారు. సిఎస్ఆర్ ఫండ్ కింద హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ కంపెనీ ఇటీవల రెండు కోట్ల ముప్పై లక్షల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను అందజేసింది వీటిలో ఎక్సరే 500 ఎంఏ యూనిట్ ఏడోనిస్ కంపెనీ.. అదేవిధంగా లాప్రోస్కోపీ పరికరాలు స్మిత్ నెఫ్యూ అడ్వాన్స్ టెక్నాలజీ.. డాప్లర్ అల్ట్రాసౌండ్ మిషన్ లాజిక్ ఈ, జిఈ హెల్త్ కంపెనీకి చెందిన అత్యాదునిక వైద్య పరకారాలు సమకూర్చింది. శనివారం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హిందుస్థాన్ ఏరోనాటటిక్స్ లిమిటెడ్, అవియోనిక్స్ డివిజన్ వారి పెద్ద మనసుతో పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందాలనే సంకల్పంతో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి అధునాతన వైద్య పరికరాలు అందజేయడం అభినందనీయమన్నారు. తద్వారా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మరింత మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుతాయని ప్రజలంతా వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. కార్పొరేటు ప్రైవేటు ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వాసుపత్రిలో ప్రస్తుతం సేవలు అందుబాటులో ఉన్నాయని ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధునాతన వైద్య పరికరాలతో అనేక సర్జరీలతో పాటు అత్యుత్తమ వైద్య సేవలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ నవీనా ఆస్పత్రి డిప్యూటీ సూపరిండెంట్ ఉదయ్ ఆదిత్య పలువురు వైద్య నిపుణులు డాక్టర్లు పాల్గొన్నారు.

# మేడారంలో గవర్నర్‌కు ఘనస్వాగతం పలికిన కరీంనగర్ సీపీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మేడారం సమ్మక్క-సారలక్క వనదేవతల దర్శనార్థం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ కి పూల మొక్కను అందజేసి వారు సాదరంగా ఆహ్వానించారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చిన గవర్నర్ వెంట, మంత్రి సీతక్క, జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శనివారం పూర్తి చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, భారతి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రూల్స్ పాటించడం మనందరి గురుతరమైన బాధ్యత..

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి -అజాగ్రత్త నిర్లక్ష్యం వల్లే అధికంగా రోడ్డు ప్రమాదాలు

## - ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి..

## - జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు సమావేశానికి హాజరు..

**సూర్య, తిమ్మాపూర్**

ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి గురుతరమైన బాధ్యత అని భారం అనుకోవద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. వాహనదారులతో పాటు ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రయాణం సాగించాలని సూచించారు. సురక్షితమైన ప్రయాణం ద్వారా మన కుటుంబ ంతోపాటు ఇతరుల కుటుంబాలకు నష్టం కలగకుండా చూసుకోవాల్సిన అవసరం అంద రిపై ఉందన్నారు. శనివారం తిమ్మాపూర్ లోని ఆర్టీఏ కార్యాలయంలోని జువ్వాడి చొక్కా రావు (సారధి) చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారుల అజాగ్రత్త నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఎవరికివారు తమ బాధ్యతగా భావిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎక్కడా వాటిని బ్రేక్ చేయవద్దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా పాఠశాలల విద్యార్థులు



తల్లిదండ్రులు చుట్టుపక్కల వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. తిమ్మాపూర్ సారధి చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ లో ఇప్పటి వరకు దాదాపు 22,000 మంది విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు తిమ్మాపూర్ చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ను సందర్శించి రూల్స్ పై శిక్షణ పొందాలని సూచించారు. అడిషనల్ డిసిపి వెంకట రమణ ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చన్నారు. అతివేగము నిర్లక్ష్యం అజాగ్రత్త తో నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పూర్తిగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించవచ్చు న్నారు. ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా నెలరోజులపాటు జిల్లాలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై వివిధ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. పోలీస్ శాఖ ఆర్ అండ్ బి శాఖ వైద్యశాఖ వివిధ శాఖలతో కలిసి ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. నెలలో ఒకరోజు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన తరగతులు నిర్వహించాలని ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ సూచించారు. రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా నిర్వహించిన క్విజ్ రంగోలి పోటీల్లో ప్రథమ చూపిన పలు పాఠశాలల విద్యార్థులకు మహిళలకు బహుమతులు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ ఆర్ అండ్ ఈ ఈ నరసింహా చారి ఎంపీఓ రవికుమార్ తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ ఏఎంవీఐ లు స్రవంతి, హరిత చిల్డ్రన్స్ అవేర్నెస్ పార్క్ ఇన్స్ట్రక్టర్ హారిక తో పాటు పలువురు అధికారులు ఆర్టీఏ పోలీస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత మార్పిడి ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా

## - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనర్‌ను ఉద్దేశించి తాను మత మార్పిడులు చేస్తున్నారని అన్నట్లు ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఐపీఎస్ అసోసియేషన్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు. తాను అలా మాట్లాడినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. అలా నిరూపించలేకపోతే ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పిన పక్షంలో తాను ప్రివిలేజ్ మోషన్‌ను ఉపసంహరించుకుంటానని తెలిపారు.

# ముగిసిన మినీ మేడారం జాతర

## - వనప్రవేశం చేసిన సమ్మక్క - సారలమ్మ

**సూర్య, వీణవంక**



మూడు రోజుల పాటు భక్తుల నీరాజనాలు అందుకున్న వనదేవతలు సమ్మక్క – సారలమ్మలు తిరిగి వనంలోనికి ప్రవేశించారు. వీణవంకలో మినీ మేడారం జాతర ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ముగిశాయి. కరీంనగర్ జిల్లా వీణవంకలో 'మినీ మేడారం'గా పేరుగాంచిన సమ్మక్క – సారలమ్మ జాతర మూడు రోజుల పాటు కనులపండువగా సాగింది. గద్దెపై కొలువుదీరిన తల్లిబిడ్డలను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. తమ కోరికలు తీర్చినందుకు మొక్కులు చెల్లించుకుని, అమ్మవార్లకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. నేడు ఉత్సవాల ముగింపు సందర్భంగా కోయ పూజారులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, దేవతలను జనాల మధ్య నుండి తిరిగి వనంలోకి తీసుకెళ్లారు. ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు, హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి, ప్రత్యేక బలగాల పర్యవేక్షణలో భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. ?కాగా జాతర విజయవంతం కావడం పట్ల యువ్ టివి అధినేత పాడి ఉదయానంద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భక్తులందరిపై ఆ వనదేవతల ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన కోరుకున్నారు.

## ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న ఎంపిడివో శ్రీధర్ పదవీ విరమణ

**సూర్య, వీణవంక:**

ప్రభుత్వ బాధ్యతలను ప్రజలకు ఉపయోగపడేలా నిర్వహించి, అత్యుత్తమ సేవలందించిన వీణవంక మండల పరిషత్ అభివృద్ధి అధికారి మెరుగు శ్రీధర్ శనివారం ఘనంగా పదవి విరమణ చేశారు. తన సుదీర్ఘ సర్వీసులో వీణవంకతో పాటు పలు మండలాల్లో పని చేసిన ఆయన, నిబద్ధత గల అధికారిగా గుర్తింపు పొందారు. ?శనివారం వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, రాజకీయ నాయకులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... ?ప్రభుత్వ ఉద్యోగికి విరమణ అనేది సహజమని, కానీ పని చేసిన కాలంలో ప్రజల మెప్పు పొందడం గొప్ప విషయమని కొనియాడారు. ?ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి అర్హుడికి అందేలా చేయడంలో శ్రీధర్ తీసుకున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ?సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన సానుకూల దృక్పథం అందరికి ఆదర్శమని కొనియాడారు. ?ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజమల్లు, ఎంఈఓ శోభారాణి, వీణవంక సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, రాయిశెట్టి లత, గెల్లు శ్రీనివాస్ యాదవ్, జడల శ్రీకాంత్, కలకొండ సరోజన మధుకర్ రెడ్డి, తిరుపతి గౌడ్, సంపత్ రెడ్డి, అందె కుమార్, నలగొని సరోజన రాజారాం గౌడ్, తనగు సంధ్య సందీప్, కర్ర విజయ భగవాన్ రెడ్డి, దాట్ల వీరస్వామి, బావు సంపత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీధర్ దంపతులను ఆశీర్వదించారు.



## ఆంజనేయ స్వామి ఆలయంలో శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు.

### - భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామీజీ..

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి:కోరిన కోరికలు తీరుస్తూ కొంగుబంగారంగా నిలుస్తూ దినదిన అభివృద్ధి చెందుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీ స్వయంభు పాంబంద పంచముఖ శ్రీఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో మండలంలోని లంబాడిపల్లె గ్రామానికి చెందిన బరెడ్డి ధర్మేందర్ రెడ్డి అనే భక్తుడు గత సంవత్సరం అందజేసిన శ్రీశనీశ్వరుడి విగ్రహం ప్రతిష్ఠించబడి సంవత్సరం పూర్తయి శ్రీ శనీశ్వరులకు మొదటి శని త్రయోదశి సందర్భంగా శనివారం అంగరంగ వైభవోపేతంగా విగ్రహాన్ని శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి వారి చేతులు మీదుగా భక్తుల సమక్షంలో వైభవంగా ప్రతిష్ఠించారు.ఈ కార్యక్రమంలో భక్తులు బరెడ్డి ధర్మేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి దంపతులు,రాజు,ఆలయ అర్చకులు మధు స్వామి,సంతోష్,వెంకటేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో,పలు చోట్ల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

# ముగిసిన సియం కప్ క్రీడలు

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులపాటు నిర్వహించిన మండలస్థాయి సీఎం కప్ క్రీడలు శనివారం ముగిసినట్లు ఎంపీడీఓ ఎల్ రాధా తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై జిల్లెల్ల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడాకారులు క్రీడలతో పాటు, విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్సై సూచించారు. ఈ మండలస్థాయి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థుల కు ఎంపీడీఓ రాధ, ఎస్సై రమేష్ లు బహుమతులు ప్రధానం చేసారు.ఈ కార్యక్రమం లో చందుర్తి మండల, గ్రామ సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు,క్రీడాకారులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉస్మాన్ పాషా

**సూర్య, హుజురాబాద్.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా హుజురాబాద్ కు చెందిన ఉస్మాన్ పాషా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా జాలి మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఉస్మాన్ పాషా మాట్లాడుతూ... రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శిగా కర్ర రాజిరెడ్డి

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు కర్ర రాజిరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కర్ర రాజిరెడ్డిని రామడుగు మండల విశ్రాంత ఉద్యోగులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం తాను పోరాడుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# అశోక్ మృతి పట్ల సంతాపం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు రాజూరి అశోక్ శనివారం మృతి చెందడం పట్ల పలువురు బిజెపి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అశోక్ మృతదేహం పై బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, తూర్పాటి రాజు, తిప్పబత్తిని రాజు, రావుల వేణు తదితరులు మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# గాయత్రి బ్యాంకు ద్వారా ప్రమాదభీమా చెక్కు అందజేత

**సూర్య,రాయికల్**

రాయికల్ గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారులైన దుంపాల రాజిరెడ్డి ప్రమాదవశాత్తు మరణించగా, మృతుడికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా 1లక్ష రూపాయల చెక్కును మృతుని నామిని దుంపాల లలిత కు రాయికల్ తహసీల్దార్ నాగార్జున చేతులమీదుగా చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ నాగార్జున మాట్లాడుతూ మద్యతరగతి వ్యాపార, ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు ఋణాలను ఇస్తున్నారని,నామమాత్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఎటిఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా



రాయికల్ పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామని అన్నారు. అనంతరం బ్రాంచి మేనేజర్ ఎస్.మధు మాట్లాడుతూ మైక్రో ఎటిఎం,ఏఇ పి ఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందని,వినియోగదారులకు ఈ కేవైసీ ద్వారా ఖాతాలను ఓపెన్ చేయడం జరుగుతుం దన్నారు. కేవలం 0.90% సాలుసరి వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ.8,600తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలియజేశారు.బ్యాంకు యొక్క (కస్టమర్ సర్వీస్ పాయింట్) బ్యాంకింగ్ కరస్పాండెంట్స్ని నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకువచ్చారని అన్నారు.సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో,జిరాక్సను బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని, అలాగే కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టు ఆఫీస్ డిపాజిట్లపై కూడ కేవలం 0.83 పైసలకే అనగా 10శాతం పి. ఏ. రేటుకి ఋణసౌకర్యం అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచి సీనియర్ ఆఫీసర్ జి.రాము జూనియర్ ఆఫీసర్ ఎమ్.ఏ. ఆసీఫుద్దీన్ పాల్గోన్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతరలో భక్తులకు 24 గంటల 108 అంబులెన్స్ సేవలు

**సూర్య, శంకరపట్నం**



కేశవపట్నం సమ్మక్క - సారలమ్మ మహా జాతరకు విచ్చేసిన భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని 108 అంబులెన్స్ వైద్య సేవలను అందుబాటులో ఉంచినట్లు ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ తెలిపారు. నాలుగు రోజుల పాటు కొనసాగుతున్న జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా 24 గంటల పాటు అంబులెన్స్ సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ ఆదేశాల మేరకు సేవలను సమర్థవంతంగా నిర్వహించామని చెప్పారు. జాతర ప్రాంగణంలో అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో వైద్య సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని అన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది సమన్వయంతో పని చేయడం అభినందనీయమని భూమా నాగేందర్ సంతోషం వ్యక్తం చేశారు. సేవల నిర్వహణపై జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్ సిబ్బందిని అభినందించారు. ఈ సేవల్లో 108 ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ కాజా కాలీలుల్లా పాల్గొని తమ విధులను నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు. భక్తులు అవసరమైనప్పుడు 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జాతర ముగిసే వరకు అంబులెన్స్ సేవలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు.

## పదవీ విరమణ పొందిన ఈ వో కు ప్రత్యేక సన్మానం

**సూర్య కొత్తపల్లి**



నిరుపేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ తాను ప్రత్యేకంగా అభిమానంతో రూపొందించిన ప్రత్యేక కవిత రచన ఫోటోను ఇటీవల ఈవోగా పదవీ విరమణ చేసిన నాగారపు శ్రీనివాస్ కు సన్మానం నిర్వహించి అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద వికలాంగుడు నరేష్ మాట్లాడుతూ నాగారపు శ్రీనివాస్ జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను పేర్కొన్నారు .ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ కోలేటి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఖండే. పోశం కుటుంబంను శనివారం కమాన్ పూర్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతి పరామర్శించారు. ఇటీవల పోషం, స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఖండే గట్టయ్య, ఖండే రవి తండ్రి మృతి చెందాడు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి,ఎండి ఇక్బాల్, మండల ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షుడు మోత్కురి నవీన్, పెగడ పూర్ణ చందర్, గోలివాడ పానుగంటి శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ మినిహాయింపు ఇవ్వాలి

**- టెట్ రద్దుకై చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ**

**సూర్య జగిత్యాల అర్బన్**



సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలనిపి ఆర్ టీ యు టీ ఎస్ ఉపాధ్యాయ సంఘం నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎఐజాక్టో పిలుపు మేరకు పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 న సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ "చలో ఢిల్లీ' పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆనందరావు, అమర్నాథ్ రెడ్డిలు మాట్లాడుతూ విద్య హక్కు చట్టం 2009 లోని సెక్షన్ 23 ను సవరించి 2010 కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యులు ఎ వి న్ రాజు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాసిత్, రాష్ట్ర కార్యదర్శి అనూజ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీదేవి, బాధ్యులు హరీష్, ఆత్మ చరణ్ రావు, అనిల్ రావు, శ్రీనివాస్, రాజశేఖర్, గంగారెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు

## నేడు పొలాసలో లక్ష్మీ సరస్వతి హావనం

**- లలితామాత ఆలయంలో పౌర్ణమి సందర్బంగా యజ్ఞం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రతి పౌర్ణమి నాడు పొలాసలోని108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయంలో లలితమాత జయంతి సందర్భంగా శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మి సరస్వతీ హావనయజ్ఞ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తూనా న్నమని లలితమాత ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో ఆదివారం మాఘ శుద్ద పౌర్ణమినీ పురస్కరిం చుకొని హావనం కార్యక్రమాన్ని వాస్తు శాస్త్రా పండితులు శ్రీవేణుగోపాలా చార్య కౌశిక మంగళ శాషణమూలతో బ్రహ్మశ్రీ తీగుళ్ల విష్ణుశర్మ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారని ఆలయ తెలిపారు.లోక కళ్యాణర్థమై పౌర్ణమి సందర్భంగా ఉదయం 8 గంటలకు లలితసాహస్రణమా పారా యణం, 9గంటలకు యజ్ఞం, 10 గంటలకు కుంకుమర్చన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సాయంత్రం ఆలయంలో నక్షత్ర హారతి, దీపాలంకరణ, రాత్రి పారాయణం ఉంటుందని భక్తులు, మాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలనీ కోరారు.

## మస్జిద్ కు గేట్ వితరణ.

**సూర్య. ఇల్లంతకుంట.**

మండలములోని రేపాక గ్రామంలో జామ మస్జిద్ కు గేట్ ను అదే గ్రామానికి చెందిన మహమ్మద్ హైమద్ హుస్సేన్ వారి సోదరులు కలసి వారి తండ్రి దండ్రులు కీ.శ.రాజమహమ్మద్.అంకూస్ బీ ల జ్ఞాపకార్థం గేట్ ను విరాళంగా అందజేసి, బిగింపజేయించారు. మస్జిద్ ఇమామ్ ముంషాద్ అలీ మాట్లాడుతూ మస్జీద్ కు గెట్ విరాళంగా అందించడం అదృష్టంగా బావిస్థానన్నారు.మస్జీద్ అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇమామ్ ముంషాద్, మొహ్మద్ హైమద్ హుస్సేన్, ఆఫ్రిధ్,అబ్దుల్ ఖుర్షీద్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో యువత రాణించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్ర స్థాయి పోటీల్లో యువత రాణించాలని కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ పోటీలను ఎంపీడీవో సాధినేని ప్రియాంక, తహసీల్దార్ ముస్త్యాల వాసంతి, ఎస్సై కొట్టే ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇందులో ఎంపికైన వారిని మంథని నియోజకవర్గ స్థాయి లో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పట్టుదలతో ఆడితే ఓటమి అనేది జరగదని గెలుపు మనవశమైతుందని విజయకుమార్ స్పష్టం చేశారు. ప్రతి యువత ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొనాలని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే గెలుపు మన ముంగిట్లోకి వాలుతుందని స్పష్టం చేశారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రేణుక కవిత పాల్గొన్నారు.

## క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులే క్రీడల్లో రాణిస్తారు

**సూర్య, సెంటినరీ కాలనీ**



క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులే క్రీడల్లో రాణిస్తారని రామగిరి ఎంపిడివో బద్రి శైలజరాణి, తహసీల్దార్ పర్నంది సుమన్ అన్నారు. 2వ విడత సీఎం కప్ మండల స్థాయి పోటీలు శనివారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా హాజరైన వీరిరువురు పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను పేరుపేరున పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులకు క్రమశిక్షణ తప్పనిసరి అన్నారు. ఆటలతో శారీరక దృఢత్వం వస్తుందని, ఇది చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గెలుపోటములు సహజమని, వీటిని క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలన్నారు. అనంతరం జరిగిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో మంథని జేఎన్టీయూ జట్టు గెలుపొంది ంది. సీఎం కప్ మండల ఇంచార్జి సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండ్ ఉమేష్, ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, కోటి, రంజిత, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన సర్పంచ్.

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు క్రీడాకారులను శనివారం అభినందించి శాలువాతో సత్కరించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో గ్రామ స్థాయి సీఎం క పోటీల్లో పాల్గొన్న గుండారం క్రీడాకారులు గుర్రాల వంశీ, నాయిని మణికంఠ, పిడుగు అజయ్, గాదే అంజిత్ లను అభినందించి గుండారం పెద్దమ్మ ఆలయంలో ఘనంగా సన్మానించారు. వీరు నలుగురు మండల స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి-3 న మంథనిలో జరిగే పోటీల్లో వీరు పాల్గొం టారు. మండల స్థాయిలో రాణించి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో రాణించ ాలని సర్పంచ్ పోచారం కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్, గుర్రాల రాకేష్, పిడుగు సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ యువసేన యూత్ అసోసియేషన్ ఏర్పాటు

**- ప్రజా గాయకురాలు విమలక్క చేతుల మీదుగా సర్టిఫికెట్ ఆవిష్కరణ**

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలో నూతనంగా పీపుల్స్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు జాతీయ క్రీడా శిక్షకులు సంజీవ రావు తెలిపారు. ఇందులో భాగంగా పీపుల్స్ యూత్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను శెనివారం నాడు అరునోదయ కలా కారిని విమలక్క చేతులమీదుగా హేదరాబాద్ లో ఆవిష్కరించారు. అలాగే ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ అండ్ సొసల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసీమ్ చేతుల మీదుగా పీపుల్స్ యువసేన ఇన్స్టాగ్రామ్ ఖాతాను ప్రారంభించడం జరిగిందని అయన తెలిపారు. పీపుల్స్ యూవసేన అధ్యక్షులు మేకల సంజీవ రావు మాట్లాడుతూ యూవత తమ లక్ష్యలను చేరుకొని దేశ ప్రజా శ్రేయస్సు కోసం సేవ దృక్పదాన్ని అలవర్చుకొని సామజిక బాధ్యత కలిగి ఉండాలనె ఆశయం తో ఈ యూవసేన ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. యువసేన ద్వారా సబ్యులు తమకి తోచిన జ్ఞనాన్ని సేవ నిరతితో రానున్న కాలం లో ధర్మారం మండల ప్రజలకు యువతకు వివిధ ప్రజా సేవ కార్యక్రమాలు చేయటం జరుగుతుంది అని అయన తెలిపారు.

# జగిత్యాల మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం

**- కొత్త పాత తేడా లేకుండా కలసి పని చేయాలి - పార్టీకి నష్టం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదు**

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు మొదటి నుంచి కాంగ్రెస్‌తో అనుబంధం - టిపిసిసి ఉపాధ్యక్షుడు బల్మూరి వెంకట్**

సూర్య జగిత్యాల



పార్టీ నిర్ణయాల మేరకే అందరూ నడుచుకోవాలని పార్టీ లైన్ తప్పితే ఎంతటి సీనియర్ అయినా పార్టీ ఉపేక్షించదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు బల్మూరి వెంకట్ అన్నారు. జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మధ్య ఏర్పడ్డ అంతర్గత విభేదాల నేపథ్యంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆద్వర్యంలో మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ నిర్ణయాల మేరకు అందరూ నడుచుకోవాల్సిందేనని సూచించారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ కష్ట కాలంలో హుజురాబాద్ ఎమ్మెల్యేగా పోటీ చేశానని, ఆ రోజే తాను బలి పశువును అవుతానని తెలిసీ పోటీలో ఉన్నానన్నారు. పార్టీ కోసం బలి కావడం కూడా తాను అదృష్టంగానే భావించానని, ఆ రోజు పార్టీ పక్షాన నిలబడి కొట్లాటడం వల్లే తనను ఎమ్మెల్సీ పదవి వరించిందన్నారు. పార్టీలో అందరికీ ఒకేసారి అవకాశాలు రాకపోవచ్చని, అంతమాత్రాన నిరుత్సాహానికి గురికా వద్దన్నారు. పార్టీ నిర్ణయం తీసుకోనంతవరకు మనం ఏదైనా చెప్పవచ్చని, ఒకసారి పార్టీ నిర్ణయం తీసుకున్న తర్వాత పార్టీ లైన్ మేరకే నడుచుకోవాలి తప్పా వ్యతిరేకంగా పోతామంటే కుదరదని అన్నారు. ఒక్కోసారి పార్టీ నిర్ణయం నచ్చకపోతే ఆ విషయంలో నాలుగు గోడల మధ్య మాట్లాడాలి తప్పా, బయటకొచ్చి ఏది పడితే అది మాట్లాడం దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల పైచిలుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారని, వారి భవిష్యత్తు గురించి పార్టీ ఆలోచిస్తుందన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల జనం మన వైపు చూస్తున్నారని, ఈ నేపథ్యంలో ఒకరిద్దరు వ్యక్తులు పార్టీకి మేమే పెద్ద అని చెప్పుకుంటూ పార్టీకి నష్టం కలిగిస్తామంటే పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. పార్టీలోకి వచ్చిన కొత్తవారు, పాతవారు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగి పార్టీని మరింత పటిష్టం చేయాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగించేలా తమ దగ్గరి వాడని ఇండిపెండెంట్‌గా లేక మరే విధంగానైనా ప్రోత్సహిస్తే ఎట్టి పరిస్థితుల్లో వారిని ఉపేక్షించేది లేదన్నారు. వారి వెనుక ఎంత పెద్ద వాళ్లు ఉన్న చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒక సారి పార్టీ నిర్ణయం తీసుకున్న తర్వాత వ్యక్తి నచ్చనట్లయితే ఆ వ్యక్తి పేరు చెప్పకున్నా పర్వాలేదు కానీ మన గుర్తు చెప్పి ఓటు వేయించాలని కోరారు. జగిత్యాల లో ఏర్పడ్డ అంతర్గత విభేదాలను పరిష్కరించేందుకు ఇటు సంజయ్ కుమార్ తో అటు జీవన్ రెడ్డితో మాట్లాడాలని పార్టీ తన పై బాధ్యత పెట్టిందని వివరించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నదే మన అందరి అభిమతమని, ఆ దిశగా అందరు కృషి చేయాలని అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య కొట్లాటను రెండు ప్రాంతాల మధ్య కొట్లాటగా విభజించి పాలించే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం పడుతుందన్నారు. మీడియా చూపే ఒకటి రెండు విషయాలు చూడటానికి బాగుంటుంది కానీ, దానివల్ల ఆ తర్వాత ఎంతో నష్టం ఉంటుందన్నారు. అలాంటప్పుడు ఆ వ్యక్తికి ఆ నష్టాన్ని భర్తీ చేసే పరిస్థితి కూడా ఉండకపోవచ్చన్నారు. ఇద్దరి మధ్య అంతరం ఉన్నప్పుడు ఒకరి మాటలు ఒకరికి చెప్పకుండా వారిద్దరిని కలిపే ప్రయత్నం కార్యకర్తలే చేయాలన్నారు. పార్టీకి నష్టం జరిగితే నష్టపోయేది కార్యకర్తలేనని, మన కళ్ళను మనమే పొడుచుకోవద్దని, మన గొంతును మనమే కోసుకునే ప్రయత్నం చేయవద్దన్నారు. పట్టణంలోని అన్ని వార్డులను మనమే గెలుచుకొని మునిసిపల్ చైర్మన్ పీఠంపై మన వ్యక్తిని కూర్చోబెట్టుకుందామని పిలుపునిచ్చారు. జగిత్యాల అంటే కాంగ్రెస్ అడ్డా అని మరోసారి నిరూపించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు మొదటి నుంచి కాంగ్రెస్ తో అనుబంధం ఉందని అన్నారు. రాజకీయాల్లో కొన్ని సందర్భాల్లో ఇబ్బందులు ఎదురవుతాయని వాటిని అధిగమించేందుకు కృషి చేయాలి తప్పా పార్టీకి నష్టం కలిగించే చర్యలకు పాల్పడవద్దన్నారు. ఏది ఏమైనా పార్టీయే సుప్రీమ్ అని, ఎంత సీనియర్ అయినా, జూనియర్ అయినా పార్టీ నిర్ణయం మేరకే నడుచుకోవాలన్నారు. పార్టీ తీర్పే అంతిమ తీర్పు అని, ఆ తీర్పును అందరూ శిరసావహించాల్సిందేనని చెప్పారు. పడవలో ఒక పక్క కూర్చుని మరో పక్క రాయితో కొట్టి ముంచాలని చూస్తే ముందు ఆపక్క మునిగి ఆ తర్వాత మన పక్క కూడా పడవ మునిగి పోతుందనే సత్యాన్ని గ్రహించాలని అన్నారు. పార్టీకి నష్టం చేయాలని ఎవరైనా చూస్తే నాలాంటి కార్యకర్తలు ఊరుకోరన్నారు. ఎక్కడ ఎవరు గెలిచే అవకాశం ఉంటే అక్కడ వారిని నిలబెట్టాలని, అవకాశం రానివారికి నామినేటెడ్ లో అవకాశం కల్పించాలన్నారు.కార్యకర్తలంతా ఒక్కటిగా ఉండాలని, లేకుంటే రేపు నష్టపోయేది మనమేనని వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గట్టు సతీష్, మాజీ లైబ్రరీ చైర్మెన్ డా.చంద్ర శేఖర్ గౌడ్, మాజీ ఎ ఎం సి చైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్,బాలే శంకర్, క్యాదసు నాగయ్యా,చెట్పల్లి సుధాకర్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,పట్టణ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందరి మన్ననలు పొందేవారే ఉపాధ్యాయులు

**- ఎం.ఈ.ఓ లు ఎనగందుల కొమురయ్య, జింక మల్లేశం**

సూర్య, సెంటినరీ కాలనీ

అందరి మన్ననలు పొందే వారే ఉపాధ్యాయులని రామగిరి మండల ఎం.ఈ.ఓ ఎనగందుల కొమురయ్య, రామగుండం ఎం.ఈ.ఓ జింక మల్లేశం అన్నారు. రామగిరి మండలం చందనాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఒడ్నాల ప్రశాంత రాణి-కొండు రవీందర్ రావు పదవి విరమణ సందర్భంగా శనివారం వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 42 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించేవారు తక్కువగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ అనేది సహజమని తదనంతరము ఆరోగ్యం కాపాడుకుంటూ “ప్రశాంత” జీవనం గడపాలని ప్రశాంత రాణీ ని వారు కోరారు. స్థానిక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం.లక్ష్మి, సర్పంచ్ కొండా మంజుల-శ్రీనివాస్, పల్లె ప్రతిమ పీవీరావు(రత్నాపూర్), ఎర్రవెల్లి కృష్ణ వేణి-నరేష్ రావు(దుబ్బాపల్లి), కాంగ్రెస్ మండల కన్వీనర్ పేరలఉమ మహేశ్వర రావు,తో పాటు ఉపాధ్యాయులు మల్లేశం, రాచర్ల శ్రీనివాస్,నరేష్ , వెంకటేశ్వర్ రావు, బుర్రి శ్యామ్, హిందీ.సారయ్య, అంజనీ కుమార్, రవీందర్ రెడ్డి, నరేందర్, నాగరాజు, స్వరూప,నిర్మల మేరీ,అన్నపూర్ణ,పూర్ణచందర్, డాక్టర్ కొండు మౌనిక, కొండు అభినవ్,కెక్కర్ల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**- మల్లేశం యాదవ్ కు అవార్డు రావడం గ్రామానికే గర్వకారణం**

**- మల్లేశంను సన్మానించిన సర్పంచ్ రాజబోయిన అర్చన, పాలకవర్గం**

సూర్య గంభీరావుపేట




గంభీరావపేట మండలం నర్మాలకు చెందిన బొంగు మల్లేశం యాదవ్ కు ఇండియన్ ఐకాన్ అవార్డు పొందడం గ్రామానికి గర్వకారణమని గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అవార్డు గ్రహీత మల్లేశం యాదవ్ ను పాలకవర్గంతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అర్చన మాట్లాడుతూ.. నర్మాలకు చెందినయువ రైతు మల్లేశం ఆర్ఎంపి గా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ,గత కొంతకాలంగా సేంద్రియ పద్ధతిలో పలు రకాల కూరగాయల సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని,ఇంతకు ముందు హైదరాబాద్ లో మహానంది అవార్డుతో పాటు, ఇటీవల వరంగల్ వేదికగా ఇండియన్ ఐకాన్ అవార్డు పొందడం అభినందనీయమని,భవిష్యత్తులో ఇంకా ఎన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్రె సుదర్శన్, వార్డ్ సభ్యులు కర్రోళ్ల జ్యోతి గుండెల్లి చంద్రయ్య భత్తిని రాజశేఖర్ ఓరగంటి ఎల్లయ్య పౌడాల బాలలక్ష్మి గెరిగంటి మానస గుండెల శిరీష గుండెల్లి కళ్యాణ్ కుమార్ నిమ్మల రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు పురం రాజేశ్వరరావు నాయకులు రాజబోయిన ఆంజనేయులు బాలనర్సు మహేందర్ కారోబార్ భాస్కర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

సూర్య రామడుగు



రామడుగు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు శనివారం రామడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ క్రీడల్లో భాగంగా వాలీబాల్ ఖో ఖో కబడ్డీ అథ్లెటిక్స్ లో వివిధ క్లస్టర్ల క్రీడాకారులు పాల్గొన్నారనివీటిలో ఎంపికైన క్రీడాకారులను అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామని తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా రామడుగు గ్రామ సర్పంచ్ మొయిజ్ వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్‌లు కార్యదర్శులు హెచ్ఎం పద్మజ పాల్గొన్నారు.ఈక్రీడా పోటీలను మండల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు దత్తాత్రి శర్మ ఎజాజ్ రమేష్ రూపా రాణి వీర్ పాల్ రెడ్డి, వెంకటలక్ష్మి ప్రవీణ్ఆశాలు రాజశేఖర్ ప్రదీప్ దీప దేవేంద్ర నిర్వహించారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి**

సూర్య చొప్పదండి



మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పట్టణంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని, ఎవరైనా కోడ్ ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఎస్ఐ నరేష్ రెడ్డి హెచ్చరించారు. అభ్యర్థులు లేదా అనుచరులు గాని డబ్బు, మద్యం, గిఫ్టులు పంచిన, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు దుర్వినియోగం చేసిన కఠిన చర్యలు ఉంటాయన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీ ఊరేగింపులు, స్పీకర్లు వాడటం చేయరాదని తెలిపారు..

## సమ్మక్క సారాలమ్మ ఆశీస్సులతో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధించుకుందాం

సూర్య ఓదెల

ఓదెల మండలం కొలనూర్ శ్రీ సమ్మక్క సారాలమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో ఉద్యమకారుల అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని,రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య, కుంచం మల్లయ్య, కసారపు ఐలయ్య,మధు, రాజు, రాహుల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**- జీఎంలు సుంకర, కొలిపాక**

సూర్య, సెంటినరీ కాలనీ






పదో తరగతి పాసై, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, మూడేళ్ల అనుభవం ఉన్న సెంటినరీ కాలనీ, పరిసర గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచితంగా వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వబడునని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి రామగుండం-3 ఉ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సెంటినరీ కాలనీ, ప్రభావిత ప్రాంతాల, పరిసర గ్రామాల నిరుద్యోగ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వారికి వైద్య పరీక్షలు చేసి, శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈ శిక్షణకు 18 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవారు అర్హులని, ఎస్సీ, ఎస్.టి. అభ్యర్థులకు వయోపరిమితి సడలింపులో ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తాయని వారు అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు స్థానిక జి.వి.టి. సి. కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తులు అందజేయాలని అన్నారు. కావున నిరుద్యోగ యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉనికి కోసం కౌశిక్ రెడ్డి పిల్ల చేష్టలు

## - తలవంపులు తెస్తున్న ఎమ్మెల్యే వ్యవహారం - వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

ప్రజా సమస్యల పరిష్కరించడానికి పాడి కౌశిక్ రెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే అభివృద్ధిని పక్కనపెట్టి రాజధానిలో మకాం పెట్టిన కౌశిక్ రెడ్డి ఉనికి కోసం పిల్ల చేష్టలు చేస్తున్నాడని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం ఆయన హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... హుందాగా ఉండాల్సిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వీధి రౌడీల అధికారులను దూషించడం, దౌర్జన్యాలకు దిగడం దారుణం అని అన్నారు. వ్యక్తిగత ఇమేజ్ కోసం, అత్యుత్సాహంతో తప్పు చేయడం ఆపై క్షమాపణ కోరడం కౌశిక్ రెడ్డికి అలవాటు గా మారిందని అన్నారు. శుక్రవారం కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక అబద్ధపు ప్రచారాన్ని విడుదల చేశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను ఇబ్బంది పెడుతున్నారని కట్టు కథలు అల్లుతున్నాడని ముఖ్యమంత్రి, మంత్రులపై, కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కోర్టు ఆదేశాలు అమలులో ఉండగా కావాలని కౌశిక్ రెడ్డి మీడియా హైప్ కోసం ర్యాలీగా బయలుదేరాడని, కౌశిక్ రెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తే చట్టం తన పని తను చేసుకుంటుందని, దీంట్లో ఎవరికి మద్దతు పలకలేదని, అంతగా దర్శనానికి వెళ్ళాలి అనుకుంటే పక్కనే ఉన్న సారలమ్మ దర్శనం చేసుకోవాలి, లేదంటే



సమ్మక్క - సారలమ్మ వచ్చిన తరవాత దర్శనం చేసుకోవాలి కానీ కోట్లాది మంది కొలిచే జాతరలో ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం ఏంటని, జాతరలో కూడా తన రాజకీయ దురుద్దేశాన్ని చూపెట్టాడని మండిపడ్డారు. ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తామంటే కుదరదని, ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం అని కౌశిక్ రెడ్డి ఇది గుర్తు పెట్టుకోవాలని, గడిచిన రెండేళ్లలో కాంట్రవర్సీలు తప్ప హుజురాబాద్ నియోజకవర్గానికి చేసింది ఏం లేదని అన్నారు. బేషరతుగా మైనారిటీ సోదరులకు అంబేద్కర్ చౌరస్తాలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**- తలవంపులు తెస్తున్న కౌశిక్ వ్యవహారం**

బాధ్యత గల పదవిలో ఉండి ప్రజలకు సేవ చేయాల్సింది పోయి ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే జాతరలో తన పెత్తనం నడవకపోతే వీణవంక ను తగలబెడుతాం అంటూ కౌశిక్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని, ఆయన వ్యవహారం తలవంతులుగా మారిందని అన్నారు. కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర పనుల పట్ల కేటీఆర్, హరీష్ రావు సమాధానం చెప్పాలని, ఇలాంటి ఎమ్మెల్యేను పక్కన పెట్టుకొని మీరు మీ నియోజకవర్గంలో కూడా ఇలాంటి రాజకీయ దూషణలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు. పోలీసులపై ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం కౌశిక్ రెడ్డికి తగదని అన్నారు. సిపి, ఏసిపిగా ఉన్న అధికారిని పట్టుకొని మత విద్వేషాలు రెచ్చగొట్టేలాగా వ్యాఖ్యలు చేయడం, విధులకు భంగం కలిగించడం సిగ్గుచేటని, ఉద్దేశ్య పూర్వకంగా వ్యాఖ్యలు చేసి తప్పించుకుంటున్నాడని, ఇలాంటివి కౌశిక్ రెడ్డికి కొత్తవి కావని గతంలో గవర్నర్, మహిళల పట్ల, అధికారుల పట్ల, కులం పేరుతో, మతం పేరుతో దూషించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసుల తీరు చూస్తే ఒక్కటైన ప్రజా ఉద్యమం కోసం ప్రజల అవసరాల కోసం కొట్లాడలేదని, ఎంతసేపు తన స్వంత లాభం కోసం చూసుకుంటున్నాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్, జమ్మికుంట చైర్మన్ పీఠాలు కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు. సమన్వయ కమిటీ నివేదికల ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీ ఫాంలు రెండవ తేదిన అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల తిరుపతి, తోట రాజేంద్రప్రసాద్, యేముల పుష్పలత, ఆలేటి సుశీల, అలీం, ఎండి. అప్సర్, ఎర్ర రవీందర్, రమేష్, రాజు, కేఆర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వరద కాలువ నుండి అక్రమ మట్టి తరలింపు పై ప్రజల ఆందోళన

**సూర్య మేడిపల్లి**



వరద కాలువ నుండి అక్రమంగా వ్యాపారులు మట్టిని తరలిస్తున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఎంతో విలువైన మట్టి అక్రమ వ్యాపారులకు వరంగా మారింది. అధికారులు పట్టించుకోకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిరోజు రాత్రులు తెల్లవారుజాము వరకు వరద కాలువ మట్టిని టిప్పర్ల ద్వారా వ్యాపారులు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. బరువైన టిప్పర్లు నడవడం వలన కొండాపూర్, విలయతాబాద్ గ్రామాలలోని రోడ్ల పై అనేక గుంతలు ఏర్పడి రోడ్డుపై నడిచే వారికి, ఇతర వాహనాలకు, తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మట్టి నుండి ఏర్పడిన దుమ్ముకు గ్రామాల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు అని కొండాపూర్ గ్రామ వికాస ఐక్యవేదిక ప్రతినిధులు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం రోజు తహసిల్దార్ మునీందర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మా గ్రామాలకు అవసరమైన మట్టి కొరత ఏర్పడే అవకాశం ఉందని, వెంటనే అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యాపారులపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని అక్రమ మట్టి రవాణాను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వికాసా ఐక్యవేదిక ప్రతినిధులు ఎద్దండి భూమయ్య, పిట్టల నారాయణ, మునుగూరి హనుమంతు, ఎదులాపురం దుబ్బరాజం, ఎదులాపురం గంగారాజం, చెరుకూరి రాజేశం, దప్పు ప్రేమ్ కుమార్, బొల్లారం బాపు, దప్పు భూమయ్య లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో లింగంపల్లి మమత - శ్రీనివాస్ చేరిక

**- 13వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ రోజు రోజుకు వేగం పుంజుకుంటుంది. ఈ సందర్భంగా లింగంపల్లి మమత-శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ నానువాళ్ల సంపత్ ను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. సంపత్ తండ్రి శ్రీనివాస్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అడిచెర్ల రాజమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని, కనవేన కొమురయ్య చెయ్యి విరుగగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**సూర్య, వేములవాడ**

కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా కీలకంగా పనిచేస్తున్న నాయకుడు మెండే రాజు బిపార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మెండే రాజుకు కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. వారి వెంట సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ గోలి మహేష్, పెద్ది రాజు, శ్రీనివాస్ రెడ్డి, హరీష్, మణి, శ్రీనివాస్ శివ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే నోటీసుల నాటకం

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం అత్యంత నీచమైన,ప్రతీకార రాజకీయ చర్య అని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించి కోట్లాది మంది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిల బెట్టిన కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కుళ్ళు బోతుతనానికి నిదర్శనమని విమర్శించారు.

## సమ్మక్క-సారలమ్మ దర్శించుకున్న తహసీల్దార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రం లోని పెంచికల్ పేట్ గ్రామంలో గల సమ్మక్క-సారలమ్మ దేవతలను కమాన్ పూర్ తహశీల్దార్ ముస్త్యాల వాసంతి రెవెన్యూ సిబ్బందితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పల్లె నారాయణ, కొండ వెంకటేష్, కర్రు శ్రీనివాస్, పొలావేన రాజు, ఎద్దు రాజేశం, చిమ్మనవేన మల్లేష్, ఆకనపల్లి సుధాకర్ గౌడ్, ఎంబడి శ్రీకాంత్, సుంకరి రజిత, గొడిశెల శ్రీధర్, కోయ పూజారులు తహశీల్దార్ ముస్త్యాల వాసంతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్రవంతి, జీపీఓ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌తో పాటు తదితర రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని బొడిగ వెంకన్న ఇల్లు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధమై కుటుంబం నిరాశ్రయులైనందున శనివారం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించి తక్షణ సహాయం కింద పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధమై నిరాశ్రయులైన వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రవిశంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల సౌజన్యబి వినయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్లు ఆరెల్లి చంద్రశేఖర్, గడ్డం చుక్కారెడ్డి, విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్, సర్పంచు లు బంధారపు అజయ్ కుమార్, మామిడి రాజేశం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మాదూరి శ్రీనివాస్, కొత్తూరు మహేష్, నలు మాచు రామకృష్ణ, మంద నరసయ్య, నాయకులు ఎండి జహీర్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

**సూర్య మల్యాల**




తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మల్యాల శాఖ ఆధ్వర్యంలో శనివారం తక్కలపెల్లి గ్రామంలో ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా కళాకారులు ఇన్సూరెన్స్ పథకాలు బ్యాంక్ ఉత్పత్తులు ప్రధాన మంత్రి భీమ యోజన ప్రధానమంత్రి సురక్షా యోజన గురించి ప్రదర్శన ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనే జర్ విశ్వప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వాటర్ ప్లాంట్ నిర్మించాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సుంది ళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ నిర్మించాలని ఆర్జీ-1 జీఎం దొనకొండ లలిత్ కుమార్ కు సుందిళ్ల గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. రానున్న వేసవి కాలం లో తాగు నీరు సమస్య రాకుండా గుడికి వచ్చే భక్తులకు, గ్రామ ప్రజలకు నీటి సమస్య లేకుండా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పా టు చేసి ఉచితంగా తాగు నీరు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుందిళ్ల గ్రామ పాలక వర్గ సభ్యులు ఎరుకల చంద్రయ్య, బి.ఆర్.ఏస్ పార్టీ సీనియర్ నాయకులు బోగిరి తిరుపతి, దాసరి బాణేష్, జనగామ ప్రభాకర్, యువ నాయకులు కనుకుల సతీష్, బోగిరి దివాకర్ పాల్గొన్నారు.



# వన దేవతల పోరాట స్ఫూర్తితో పురపాలక ఎన్నికల్లో గెలుపు కోసం పోరాడాలి

**-రామగుండం బల్దియా పై గులాబీ జెండా ఎగురవేస్తాం -మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**

**సూర్య-గోదావరిఖని:**

వన దేవతలు సమ్మక్క-సారలమ్మ పోరాట స్ఫూర్తి తో ఫిబ్రవరి 11న జరగబోయే పురపాలక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం పోరాడాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని పట్టణ శివారులోని సమ్మక్క-సారలమ్మ జాతరలో ఆయన అమ్మవార్ల ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజలు సుభిక్షంగా జీవించారని, రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అరిగోస పడుతున్నారని ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. రామగుండం నియోజకవర్గం లో అభివృద్ధి సాకుతో విధ్వంసం సృష్టిస్తున్నారని, చిరు వ్యాపారుల దుకాణాలు కూల్చి వారి జీవితాలను రోడ్డుపై పడేశారని ఆరోపించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజల కష్టాలు, ఇబ్బందులు తొలగాలంటే బీఆర్ఎస్ పార్టీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని ఇందుకోసం మెజారిటీ డివిజన్ లలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని చందర్ ప్రజలను కోరారు. రామగుండం నియోజకవర్గం లోని సకల జనులందరికి సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల ఆశీస్సులుండాలని ప్రజలందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, సీనియర్ నాయకులు పి.టి.స్వామి, నడిపల్లి మురళీధర్ రావు, కల్వచర్ల కృష్ణ వేణి, జనగామ కవిత సరోజిని, బాదె అంజలి, నారాయణదాసు మారుతి, అచ్చె వేణు, బొడ్డుపల్లి శ్రీనివాస్, కరవెద శ్రీనివాస్ రెడ్డి, తోకల రమేష్, ఆర్శనపల్లి శ్రీనివాస్, కోలుగూరి సాయి కుమార్ (చింటూ), ఇరుగురాళ్ల శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ గుంతల పూడ్చివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో పలుచోట్ల స్పీడ్ బ్రేకర్ గుంతలు ఉండగా వాటిని శనివారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో పూడ్చివేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ పనులను సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జనం నుండి వనంలోకి..

**- సమ్మక్క సారలమ్మ లు వనప్రవేశం**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రతి రెండేళ్లకోసారి భక్తుల కోసం దర్శనమిచ్చిన వనదేవతలు జనం నుండి వనంలో కి వెళ్లారు. వన దేవతలు రెండు రోజుల నుండి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఎత్తు బంగారాలు, తలనీలాలు సమర్పించుకొని భక్తులు కోరికలు తీర్చాలని అమ్మవార్లను వేడుకున్నారు. కోయ పూజారులు సమ్మక్క సారలమ్మ లు పూజారులు గుట్ట పై కి తీసుకెళ్లారు.హనుమంతుని పేట లో కమిటీ చైర్మన్ సుధాకర్ రావు, సర్పంచ్ మ్యాదగోని శ్రీనివాస్, రాంపల్లి, ముత్తారం, సర్పంచ్ లు కనపర్తి సంపత్ రావు, కుమార్, ఉప సర్పంచ్ మేకల కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతిరావు, బయ్యపు కొమురయ్య , బండి సతీష్, కందుల సదయ్య, చంద్ర శేఖర్, ధర్మపురి తురుకల మద్దికుంట జాతర కమిటీ ఛైర్మెన్ ముత్యాల తిరుపతి, సర్పంచ్ గోగు రాజయ్య, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ముత్యాల నరేష్, జాతర కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మల్లేశం ప్రధాన కార్యదర్శి శంకరయ్య, సహాయ కార్యదర్శి ముత్యాల జగన్, కోశాధికారి కనకట్ల స్వామి, కార్యవర్గ సభ్యులు నర్సయ్య, రాజేశం, వెంకటస్వామి, రాజయ్య, సత్యనారాయణ, శంకర్, దేవయ్య, సారయ్య, స్వామి, ఐలయ్య, భూమయ్య, తిరుపతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా గాయకుడు గద్దర్ 78వ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీకాలనీ లోని అమరవీరుల స్థూపం వద్ద యుద్ధ నౌక గద్దర్ 78వ జయంతి వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల పోరం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, చందుపట్ల ప్రతాపరెడ్డి, వడ్లకొండ రవి వర్మ, తిరుపతి, కాంగ్రెస్ నాయకులు వనం శేషగిరిరావు, సిఐటియూ వెంకటేశ్వర్లు, కట్కూరు శంకరయ్య, పట్నం సత్యనారాయణ, వలికి విహన్‌చ్, కొండ సమ్మయ్య, నాగరాజు, వేగోళపు మల్లయ్య, తోట మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఈ వో కు ప్రత్యేక సన్మానం

**సూర్య కొత్తపల్లి**

నిరుపేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ తాను ప్రత్యేకంగా అభిమానంతో రూపొందించిన ప్రత్యేక కవిత రచన ఫోటోను ఇటీవల ఈవోగా పదవీ విరమణ చేసిన నాగారపు శ్రీనివాస్ కు సన్మానం నిర్వహించి అందజేశారు.

## ఆర్జీ-2 లో క్వార్టర్ల పై సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు సన్నాహాలు

**-క్వార్టర్ల పై ట్యాంక్ లు, చెత్త, చెదారం తొలగించండి**

**-అధికార ప్రతినిధి అరవింద్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ లో క్వార్టర్ల పై సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం జరుగుతుందని అధికార ప్రతినిధి అరవింద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లో పనిచేస్తున్న అధికారులు, ఎన్ సిడబ్ల్యూవి ఉద్యోగస్తుల క్వార్టర్స్ పైకప్పు మీద కార్పొరేట్ గైడ్ లైన్స్ ప్రకారం సోలార్ సిస్టం ప్యానెల్స్ ను ఏర్పాటు చేయడానికి కంపెనీ యాజమాన్యం నిర్ణయించడం జరిగిందని, దీనిలో భాగంగా బంగ్లాస్ ఏరియాలో గల అధికారుల క్వార్టర్స్ అయిన ఎంఏ టైప్, ఎంబి టైపు, ఎన్ సిడబ్ల్యూవి ఉద్యోగస్తుల క్వార్టర్స్ అయిన సింగరేణి హై స్కూల్ ముందు ఉన్న, పోతన కాలనీ, గాంధీనగర్, ప్రొఫెసర్ జయశంకర్ నగర్ ఎంసి టైపు, ఎండి టైపు క్వార్టర్స్ పైకప్పు పైన ఉన్న చెట్ల కొమ్మలు, డిష్ కేబుల్స్, సింటెక్స్ ట్యాంకులు, పూలకుండీలు, వేస్ట్ మెటీరియల్ స్క్రాప్ తొలగించుట కొరకై యజమాన్యం నిర్ణయించడం జరిగిందన్నారు. కంపెనీ భవిష్యత్ తరాల కోసం ఉద్యోగస్తులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఇవ్వడం కొరకు సోలార్ ప్యానెల్స్ ను క్వార్టర్స్ పైన పెట్టి విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడడం కొరకై యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. ఇట్టి బృహత్తర కార్యక్రమాన్ని చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సింగరేణియు లు అందరూ సహకరించగలరని కోరారు.

## రాజారాంపల్లి లయన్స్ క్లబ్ అభినందించిన జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు

**సూర్య ఎండపల్లి 2**



లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి గవర్నర్ అధికారిక సందర్శన ప్రత్యేక బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ల సమావేశం అధ్యక్షులు లయన్ కే, సత్యనారాయణరావు, అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరామ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ,మంచి సేవలు అందిస్తున్న రాజారాంపల్లి క్లబ్ ను అభినందించి. పివిఎస్ టివిఎస్ కు అంతర్జాతీయ పిన్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైక్రో కెబినెట్ మెంబర్స్. వేముల విష్ణుమూర్తి లయన్ సామ ఎల్లారెడ్డి రీజియన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ కామని శ్రీనివాస్ జోన్ చైర్ పర్సన్ లయన్ పి మునిందర్ రెడ్డి , సెక్రెటరీ లయన్ దుంపేట తిరుపతి గకోశాధికారి, జీరెడ్డి మహేందర్ రెడ్డి. విపిఐ .తుమ్మల రమణారెడ్డి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఏలేటి చంద్రారెడ్డి గడ్డం నందిరెడ్డి మురళి విజన్ సెంటర్ ఇంచార్జి.సంతోష్ పాల్గొన్నారు.

## మస్జిద్ కు గేట్ వితరణ

**సూర్య, ఇల్లంతకుంట.**

మండలములోని రేపాక గ్రామంలో జామ మస్జిద్ కు గేట్ ను అదే గ్రామానికి చెందిన మహమ్మద్ హైమద్ హుస్సేన్ వారి సోదరులు కలిసి వారి తండ్రి దండ్రులు కీ.శ.రాజమహమ్మద్.అంకూస్ బీ ల జ్ఞాపకార్థం గేట్ ను విరాళంగా అందజేసి, బిగింపజేయించారు. మస్జిద్ ఇమామ్ ముంషాద్ అలీ మాట్లాడుతూ మస్జీద్ కు గెట్ విరాళంగా అందించడం అదృష్టంగా బావిస్తానన్నారు.మస్జీద్ అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో యువత రాణించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర స్థాయి పోటీల్లో యువత రాణించాలని కమాన్ పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ అన్నారు. శనివారం కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ పోటీలను ఎంపీడీవో సాధినేని ప్రియాంక, తహసీల్దార్ ముస్త్యాల వాసంతి, ఎస్సై కొట్టే ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇందులో ఎంపికైన వారిని మంథని నియోజకవర్గ స్థాయి లో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పట్టుదలతో ఆడితే ఓటమి అనేది జరగదని గెలుపు మనవశమైతుందని విజయకుమార్ స్పష్టం చేశారు. ప్రతి యువత ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొనాలని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే గెలుపు మన ముంగిట్లోకి వాలుతుందని స్పష్టం చేశారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు రేణుక కవిత పాల్గొన్నారు.

## క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులే క్రీడల్లో రాణిస్తారు

**సూర్య, సెంటినరీ కాలనీ**

క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులే క్రీడల్లో రాణిస్తారని రామగిరి ఎంపిడివో బద్రి శైలజారాణి, తహసీల్దార్ పర్శంది సుమన్ అన్నారు. 2వ విడత సీఎం కప్ మండల స్థాయి పోటీలు శనివారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా హాజరైన వీరిరువురు పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను పేరుపేరున పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులకు క్రమశిక్షణ తప్పనిసరి అన్నారు. ఆటలతో శారీరక దృఢత్వం వస్తుందని, ఇది చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గెలుపోటములు సహజమని, వీటిని క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలన్నారు. అనంతరం జరిగిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో మంథని జేఎన్టీయూ జట్టు గెలుపొంది ంది. సీఎం కప్ మండల ఇంచార్జి సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండ్ ఉమేష్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, కోటి, రంజిత, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన సర్పంచ్.

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు క్రీడాకారులను శనివారం అభినందించి శాలువాతో సత్కరించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో గ్రామ స్థాయి సీఎం క పోటీల్లో పాల్గొన్న గుండారం క్రీడాకారులు గుర్రాల వంశీ, నాయిని మణికంఠ, పిడుగు అజయ్, గాదె అంజిత్ లను అభినందించి గుండారం పెద్దమ్మ ఆలయంలో ఘనంగా సన్మానించారు. వీరు నలుగురు మండల స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి-3 న మంథనిలో జరిగే పోటీల్లో వీరు పాల్గొం టారు. మండల స్థాయిలో రాణించి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో రాణించ ాలని సర్పంచ్ పోచారం కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్, గుర్రాల రాకేష్, పిడుగు సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ యువసేన యూత్ అసోసియేషన్ ఏర్పాటు

**- ప్రజా గాయకురాలు విమలక్క చేతుల మీదుగా సర్టిఫికెట్ ఆవిష్కరణ**

**సూర్య ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలో నూతనంగా పీపుల్స్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు జాతీయ క్రీడా శిక్షకులు సంజీవ రావు తెలిపారు. ఇందులో భాగంగా పీపుల్స్ యూత్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను శనివారం నాడు అరుణోదయ కళా కారిని విమలక్క చేతులమీదుగా హైదరాబాద్ లో ఆవిష్కరించారు. అలాగే ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసీమ్ చేతుల మీదుగా పీపుల్స్ యువసేన ఇన్స్టాగ్రామ్ ఖాతాను ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు.

# నీరు గారుతున్న పౌర హక్కుల దినోత్సవం

## - హక్కుల కోసం ఆవేదన వ్యక్తం చేసిన దళితులు

**సూర్య ఎండపల్లి**

ప్రభుత్వం ప్రతి నెల ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పౌర హక్కుల దినోత్సవం అనుకున్న లక్ష్యాన్ని సాధించక నీరుగారిపోతుంది. అసలు పౌర హక్కుల దినోత్సవ ఉద్దేశ్యం పక్కన పెట్టి, ప్రభుత్వ అధికారులు ఈ హక్కుల దినోత్సవ బాధ్యతను విస్మరిస్తూ తూతూ మంత్రంగా నిర్వహించడం అధికారులకే చెల్లింది, సమాజంలో ఉన్న సామాజిక అసమానతలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతగా చెప్పాల్సిన అధికారులు వచ్చామా పోయామా అన్న రీతిన వ్యవహరించడం వారి బాధ్యత రాహిత్యానికి నిదర్శనంగా ప్రజలు విమర్శిస్తున్నారు. భారత దేశంలో 77 సంవత్సరాల గా రాజ్యాంగం అమలు అవుతున్న దళితులు ఇప్పటికీ వివక్ష కి గురి అవడం దళితుల పరిస్థితికి అద్దం పడుతుంది. శనివారం



మండలంలోని సూరారం గ్రామంలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవం ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. దళితులు తమ గ్రామంలోనీ దేవాలయాల్లో మొదటి పూజకు నోచుకొని పరిస్థితి ఉందని, ఇతర కులాలు పూజలు పూజలు చేసిన చేసిన తర్వాతనే పూజలు చేయాలని హుకుం జారీ చేయడం తో తాము ఇప్పటికీ వివక్ష కి గురి అవుతున్నామని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దూడ భూమయ్య, దళితులు తమ అవేదన ను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పౌర హక్కుల దినోత్సవ స్ఫూర్తిని కాపాడాలని దళిత నాయకులు కోరుతున్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి,రెవెన్యూ పరిశీలకులు అన్వేష్ వెల్గటూర్ ఏఎస్ఐ సూర్య నారాయణ రాజు, ఎండపల్లి వసతి గృహ సంక్షేమ అధికారి మహ్మద్ అఫ్సర్,సిఆర్పి ,రజనీ,గ్రామ సర్పంచ్ కోడిపెల్లి కొమురమ్మ శ్రీనివాస్ ఉప సర్పంచ్ చెల్పూరి రవీందర్ పంచాయతీ కార్యదర్శి చిప్ప మహేందర్ వ్యవసాయ విస్తరణ అధికారిని మౌనిక , ఉపాధి హామీ సహాయకురాలు వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు పాలోన్నారు.

---

# జంతు సంక్షేమమే లక్ష్యంగా కొడిమ్యాలలో అవగాహన ర్యాలీ

## - విద్యార్థులతో చైతన్య ర్యాలీ

## - జంతువుల పట్ల మానవీయా దృక్పధం అవసరం: డాక్టర్ రాకేష్

**సూర్య కొడిమ్యాల**

మండల కేంద్రంలో శనివారం జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొడిమ్యాల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జంతు సంక్షేమంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పక్షోత్సవాల నిర్వహణ ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పశు వైద్యులు డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 14 నుంచి జనవరి 31 వరకు జిల్లావ్యాప్తంగా జంతు సంక్షేమ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. జంతువుల పట్ల మానవీయ దృక్పథాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని వివరించారు.




జంతు సంక్షేమంపై విస్తృత అవగాహన పశువులకు తగిన ఆహారం, స్వచ్ఛమైన నీరు, సురక్షిత నివాసం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వ్యాధుల నివారణలో టీకాల ప్రాధాన్యత ఎంతో కీలకమని, జంతువులపై హింసను పూర్తిగా నివారించాలని సూచించారు. జూనోసిస్ వ్యాధులపై అప్రమత్తత అవసరం జంతువుల నుండి మనుషులకు వ్యాపించే జూనోసిస్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా రేబిస్, ఆంత్రాక్స్, టీబీ, బ్రూసెల్లోసిస్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. పోటీలు -- బహుమతుల ప్రదానం జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన ర్యాలీలతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి డాక్టర్ రాకేష్, వెటర్నరీ అసిస్టెంట్ ఎస్. రాజేశం, గోపాలమిత్ర వి. రాజు, కార్యక్రమ నిర్వహణ ఇంచార్జి ఉపాధ్యాయులు వెంకటరమణ, రాజేశం మల్లేశం, అనుప రెడ్డి, సత్యానందం తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

---

## ఆంజనేయ స్వామి ఆలయంలో శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు.

**- భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామీజీ..**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి:కోరిన కోరికలు తీరుస్తూ కొంగుబంగారంగా నిలుస్తూ దినదిన అభివృద్ధి చెందుతున్న కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ శ్రీఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రంలో మండలంలోని లంబాడిపల్లె గ్రామానికి చెందిన ఐరెడ్డి ధర్మేందర్ రెడ్డి అనే భక్తుడు గత సంవత్సరం అందజేసిన శ్రీశనీశ్వరుడి విగ్రహం ప్రతిష్టించబడి సంవత్సరం పూర్తయి శ్రీ శనీశ్వరులకు మొదటి శని త్రయోదశి సందర్భంగా శనివారం అంగరంగ వైభవోపేతంగా విగ్రహాన్ని శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి వారి చేతులు మీదుగా భక్తుల సమక్షంలో వైభవంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఐరెడ్డి ధర్మేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి దంపతులు,రాజు,ఆలయ అర్చకులు మధు స్వామి, సంతోష్,వెంకటేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో,పలు చోట్ల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

## ముగిసిన సియం కప్ క్రీడలు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులపాటు నిర్వహించిన మండలస్థాయి సీఎం కప్ క్రీడలు శనివారం ముగిసినట్లు ఎంపీడిఓ ఎల్ రాధా తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై జిల్లెల్ల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శిగా కర్ర రాజిరెడ్డి

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు కర్ర రాజిరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కర్ర రాజిరెడ్డిని రామడుగు మండల విశ్రాంత ఉద్యోగులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం తాను పోరాడుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## అశోక్ మృతి పట్ల సంతాపం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు రాజూరి అశోక్ శనివారం మృతి చెందడం పట్ల పలువురు బిజెపి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అశోక్ మృతదేహం పై బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, తూర్పాటి రాజు, తిప్పబత్తిని రాజు, రావుల వేణు తదితరులు మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

---

## మత మార్పిడి ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమిషనర్‌ను ఉద్దేశించి తాను మత మార్పిడులు చేస్తున్నారని అన్నట్లు ఆరోపణలు చేయడం పూర్తిగా అవాస్తవమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఐపీఎస్ అసోసియేషన్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఆయన పేర్కొన్నారు. తాను అలా మాట్లాడినట్టు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించారు. అలా నిరూపించలేకపోతే ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పిన పక్షంలో తాను ప్రివిలేజ్ మోషన్‌ను ఉపసంహరించుకుంటానని తెలిపారు.

## ముగిసిన మినీ మేడారం జాతర

**- వనప్రవేశం చేసిన సమ్మక్క - సారలమ్మ**

**సూర్య, వీణవంక**

మూడు రోజుల పాటు భక్తుల నీరాజనాలు అందుకున్న వనదేవతలు సమ్మక్క – సారలమ్మలు తిరిగి వనంలోనికి ప్రవేశించారు. వీణవంకలో మినీ మేడారం జాతర ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ముగిశాయి. కరీంనగర్ జిల్లా వీణవంకలో 'మినీ మేడారం'గా పేరుగాంచిన సమ్మక్క – సారలమ్మ జాతర మూడు రోజుల పాటు కనులపండువగా సాగింది. గద్దెపై కొలువుదీరిన తల్లిబిడ్డలను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. తమ కోరికలు తీర్చినందుకు మొక్కులు చెల్లించుకుని, అమ్మవార్లకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. నేడు ఉత్సవాల ముగింపు సందర్భంగా కోయ పూజారులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, దేవతలను జనాల మధ్య నుండి తిరిగి వనంలోకి తీసుకెళ్లారు. ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు, హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి, ప్రత్యేక బలగాల పర్యవేక్షణలో భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. ?కాగా జాతర విజయవంతం కావడం పట్ల యుప్ టివి అధినేత పాడి ఉదయానంద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భక్తులందరిపై ఆ వనదేవతల ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన కోరుకున్నారు.

## ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న ఎంపిడివో శ్రీధర్ పదవీ విరమణ

**సూర్య, వీణవంక:**

ప్రభుత్వ బాధ్యతలను ప్రజలకు ఉపయోగపడేలా నిర్వహించి, అత్యుత్తమ సేవలందించిన వీణవంక మండల పరిషత్ అభివృద్ధి అధికారి మెరుగు శ్రీధర్ శనివారం ఘనంగా పదవి విరమణ చేశారు. తన సుదీర్ఘ సర్వీసులో వీణవంకతో పాటు పలు మండలాల్లో పని చేసిన ఆయన, నిబద్ధత గల అధికారిగా గుర్తింపు పొందారు. ?శనివారం వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, రాజకీయ నాయకులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... ?ప్రభుత్వ ఉద్యోగికి విరమణ అనేది సహజమని, కానీ పని చేసిన కాలంలో ప్రజల మెప్పు పొందడం గొప్ప విషయమని కొనియాడారు. ?ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి అర్హుడికి అందేలా చేయడంలో శ్రీధర్ తీసుకున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. ?సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన సానుకూల దృక్పథం అందరికి ఆదర్శమని కొనియాడారు. ?ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజమల్లు, ఎంఈఓ శోభారాణి, వీణవంక సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, రాయిశెట్టి లత, గెల్లు శ్రీనివాస్ యాదవ్, జడల శ్రీకాంత్, కలకొండ సరోజన మధుకర్ రెడ్డి, తిరుపతి గౌడ్, సంపత్ రెడ్డి, అందే కుమార్, నలగొని సరోజన రాజారాం గౌడ్, తనగు సంధ్య సందీప్, కర్ర విజయ భగవాన్ రెడ్డి, దాట్ల వీరస్వామి, బావు సంపత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీధర్ దంపతులను ఆశీర్వదించారు.

## తెలంగాణ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఉస్మాన్ పాషా

**సూర్య, హుజురాబాద్.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా హుజురాబాద్ కు చెందిన ఉస్మాన్ పాషా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా జాలి మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఉస్మాన్ పాషా మాట్లాడుతూ... రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.